TIMES OF VARTHA (30-01-24)fffFB_times of varha main (13-2).qxd 1/30/2024 6:54 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | మంగళవారం, 30 - జనవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 205 | పేజీలు 10 | వెల : 6/-





## ఫిబ్రవరి 27న రాజ్యసభ ఎన్నికలు

**షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల సంఘం**

**15 రాష్ట్రాల్లో 56 స్థానాలకు ఎన్నిక**

**తెలంగాణ, ఏపీలో మూడేసి స్థానాలు ఖాళీ**

న్యూఢిల్లీ : త్వరలో ఖాళీకానున్న రాజ్యసభ స్థానాలకు ఫిబ్రవరి 27న ఎన్నికలు జరగనున్నాయి. దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల్లో 56 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీఐ) సోమవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 8న రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల దాఖలుకు ఫిబ్రవరి 15 ఆఖరు తేదీ. నామినేషన్ల పరిశీలనకు ఫిబ్రవరి 16, నామినేషన్ల ఉపసంహరణకు 20 చివరి తేది. ఫిబ్రవరి 27న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనున్నది. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు నిర్వహిస్తారు. అనంతరం ఫలితాలు ప్రకటిస్తారు. కాగా ఏప్రిల్ మొదటి వారంలో 56 మంది సభ్యుల పదవీ కాలం పూర్తికానుంది. ఇందులో తెలంగాణ నుంచి మూడు స్థానాలు, ఆంధ్రప్రదేశ్ నుంచి మూడు స్థానాలు ఖాళీకాబోతున్నాయి. అత్యధికంగా ఉత్తరప్రదేశ్ నుంచి పది మంది పదవీ విరమణ చేయనున్నారు.

**తెలంగాణ నుంచి వీళ్లే :**

తెలంగాణ నుంచి మొత్తం 7 రాజ్యసభ స్థానాలుండగా.. ప్రస్తుతం మూడు ఎంపీ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. ఇందులో బడుగుల లింగయ్య యాదవ్, జోగినపల్లి సంతోష్ రావు, వద్దిరాజు రవిచంద్రల పదవీ కాలం ఏప్రిల్ 2తో ముగియ నున్నది. అయితే ఈ మూడు స్థానాలు బీఆర్ఎస్‌కు చెందినవి. అసెంబ్లీలో ప్రస్తుత సంఖ్యా బలాన్ని బట్టి కాంగ్రెస్‌కు రెండు, బీఆర్ఎస్‌కు ఒక స్థానం లభించే అవకాశముంది. పదేండ్ల తర్వాత తొలిసారి తెలంగాణ కాంగ్రెస్ నుంచి రాజ్యసభలో అడుగు పెట్టనున్నారు.

## మంత్రి కోమటిరెడ్డి, జెడ్పీ ఛైర్మన్ మధ్య మాటల యుద్ధం

**రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి అధికార పర్యటన రసా.. బసా ఉద్రిక్తత**

**కెసిఆర్, కేటీఆర్ బిఆర్ఎస్ పార్టీలో బిల్లా రంగాలుగా మారారు**

**రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని గౌరవించేది మరచి, కాలి బొటని వేలు కూడా సరిపోడనీ కేటీఆర్ అంటాడా? కేటీఆర్ ఒక బచ్చాగాడు..**

**ఎన్నికల్లో ఘోరంగా పరాజయం పొంది బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారు**

**కేటీఆర్ కు ఇంత అహంకారం తగదు.**

**టిఆర్ఎస్ కారును స్క్రాప్ కింద ఎన్నడో అమ్ముకున్నారు**

**ప్రజలను దోచుకున్నది కెసిఆర్ ప్రభుత్వం**

**రాష్ట్ర ప్రజలను ఆదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వం**

**రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శ**



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు మతిభ్రమించి అహంకారంతో మాట్లాడుతున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిలో ఎవరున్నా గౌరవించాల్సింది పోయి కేటీఆర్ అనే దొంగ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అనుచిత వ్యాఖ్యలతో అగౌరవపరిస్తాడా?, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలిగోటికి కూడా పనికిరాడని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమా ఆటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిశితంగా విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో 2.50 కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో సి.సి రోడ్లు, డ్రైనేజీలు, నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదికపై భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతు కే జేండగే, రాచకొండ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర, భువనగిరి అధనపు కలెక్టర్ జి వీరారెడ్డి, మాజీ ఉమ్మడి జిల్లా జడ్పీ ఛైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, బీబీనగర్ జెడ్పిటిసి పింగళి ప్రణీత రెడ్డి, జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు, గూడూరు సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి లు ఆశీనులై ఉన్నారు. ముందుగా గ్రామ సర్పంచ్ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు అనంతరం భువనగిరి ఎమ్మెల్యే కుంభమనిల్ కుమార్ రెడ్డి మాట్లాడినరు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మాట్లాడుతూ వారి ప్రభుత్వ సమయంలో

మిగతా 10లో..

## అందరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డు

**ఆరోగ్యశ్రీ బిల్లుల చెల్లింపులు వేగవంతం**

**మెడికల్ కాలేజీ ఉన్న ప్రతి చోటా నర్సింగ్, పారా మెడికల్ కాలేజీలు**

**పూర్తి స్థాయిలో సేవలందించేలా బీబీనగర్ ఎయిమ్స్ : వైద్యారోగ్య శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మెడికల్ కాలేజీ ఉన్న ప్రతీ చోట నర్సింగ్, ఫీజియోథెరపీ, పారా మెడికల్ కాలేజీలు ఉండేలా చర్యలు తీసుకోవాలనీ, ఇందుకోసం కామన్ పాలసీని తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికా రులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో వైద్యారోగ్య శాఖపై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం ప్రిన్సిపాల్ సెక్రటరీ శేషాద్రి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టీనా చోంగ్తు, కమిషనర్ కర్ణన్, డ్రగ్ కంట్రోల్ డైరెక్టర్ జనరల్ కమలాసన్ రెడ్డి, ఆరోగ్యశ్రీ సీఈవో విశాలాచ్చి పాల్గొన్నారు. వరంగల్, ఎల్బీనగర్, సనత్ నగర్, అల్వాల్‌లో టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని సీఎం ఈ సందర్భంగా ఆదేశించారు. వైద్యుల కొరత లేకుండా చూసేందుకు మెడికల్ కాలేజీలను ఆస్పత్రులకు అనుసంధానం చేయాలన్నారు. రాష్ట్రంలో ఇంకా ప్రారంభానికి నోచుకోని మెడికల్, నర్సింగ్, పారా మెడికల్ కాలేజీల వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. కొడంగల్‌లో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు



చేసేందుకు పరిశీలించాలని అధికారులకు సూచించారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సీఎం అన్నారు. ఆ ఆస్పత్రి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందనీ, ఉస్మానియా, నిమ్స్ ఆస్పత్రులపై భారం తగ్గుతుందని తెలిపారు. ఎయిమ్స్‌ను సందర్శించి పూర్తిస్థాయి రిపోర్టు తయారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. అక్కడ పూర్తిస్థాయి వైద్య సేవల కోసం అవసరమైతే తానే స్వయంగా కేంద్ర మంత్రిని కలిసి వివరిస్తానని చెప్పారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల ప్రజలు వైద్యం కోసం హైదరాబాద్ పైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు. ఉస్మానియా ఆస్పత్రి విస్తరణపై కోర్టు సూచనల ప్రకారం ఎలా ముందుకెళ్లాలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

### ఫార్మా కంపెనీలు ముందుకు రావాలి

మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో హౌస్ కీపింగ్ మెయింటెనెన్స్ నిర్వహణ కోసం పెద్ద పెద్ద ఫార్మా కంపెనీలు తమ సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులను ఉపయోగించాలని సీఎం కోరారు. తద్వారా ఆయా సేవలను మెరుగుపరచాలని సూచించారు. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో ఏదో ఒక ఆసుపత్రిలో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

### రూ.270 కోట్ల ఆరోగ్యశ్రీ బిల్లుల విడుదల

బోధనాస్పత్రులు, ప్రభుత్వాస్పత్రులకు పెండింగ్‌లో ఉన్న రూ.270 కోట్ల ఆరోగ్యశ్రీ

మిగతా 10లో..

## విద్యుత్ పంపిణీ సంస్థల డైరెక్టర్లకు ఉద్వాసన

**నిబంధనలకు విరుద్ధంగా ఉన్నారని పేర్కొన్న ప్రభుత్వం**

**11 మందిని తొలగిస్తూ ఉత్తర్వులు జారీ**

**కొత్త డైరెక్టర్లను నియమించే వరకూ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశం**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీఆర్ఎస్ హయాంలో నియమితులైన 11 మంది విద్యుత్ పంపిణీ సంస్థల డైరెక్టర్లకు ప్రభుత్వం ఉద్వాసన పలికింది. తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీఎస్ఎస్‌పీడీసీఎల్)కు చెందిన ఏడుగురు, తెలంగాణ స్టేట్ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌కు చెందిన ఐదుగురు డైరెక్టర్లను తొలగిస్తూ ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వీ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. డైరెక్టర్ల నియామకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోలు 18, 45 ప్రకారం వారి పదవీ కాలం రెండేండ్లుగా పరిగణిస్తారు. సంస్థ అవసరాల దృష్ట్యా ఆ కాలాన్ని ఒక సంవత్సర చొప్పున రెండు సార్లు పొడగించడానికి అవకాశం ఉంది. మొత్తంగా చూస్తే ఏ డైరెక్టరయినా గరిష్టంగా 4 ఏండ్లకు మించి పదవిలో కొనసాగడానికి వీలు లేదు. అయితే గత ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా వారి పదవి కాలాన్ని ఇష్టానుసారంగా పొడిగించింది. సదరన్ సంస్థకు చెందిన టి.శ్రీనివాస్, నార్తన్ సంస్థకు చెందిన బి.వెంకటేశ్వర్ల నియామకమే నిబంధనలకు విరుద్దంగా జరిగిందని ప్రబుత్వం పేర్కొంది. వారు ఏకంగా పదేండ్లకు పైగా కొనసాగుతున్నారని తెలిపింది. వీరిద్దరి తర్వాత జె.శ్రీనివాస్ రెడ్డి తొమ్మిదేండ్ల రెండు నెలలు పదవిలో ఉన్నారు. జి.పర్వతం, సీహెచ్. మదన్‌మోహన్ రావు, ఎస్.స్వామిరెడ్డి, పి.మోహన్‌రెడ్డి, పి.సంధ్య, పి.గణపతి ఐదేండ్ల నాలుగు నెలలుగా డైరెక్టర్లుగా కొనసాగుతున్నారు.

మిగతా 10లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
30-01-2024


## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



### జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### ప్రజావాణికి 61 ఫిర్యాదులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 61 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, యాదిరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ మకరందు, జెడ్పి సీఈఓ గోవింద్, డీఆర్డీఓ చందర్, నిజామాబాద్ ఏ.సీ.పీ కిరణ్ కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అరుదైన శస్త్ర చికిత్సలతో ప్రభుత్వాసుపత్రి పై నమ్మకం పెరుగుతుంది

### జి జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్

### అరుదైన శస్త్ర చికిత్స చేసిన జిజిహెచ్ వైద్యులకు సన్మానం



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పేద ప్రజల కోసం నెలకొల్పబడిన ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్సలు సక్సెస్ చేయడంతో ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ అన్నారు. ఇందులో భాగంగా మహారాష్ట్రలోని ధర్మాబాద్ ప్రాంతానికి చెందిన 60 సంవత్సరాల వయసు గల ఇర్ఫాన్ బేగం అబ్దుల్లా అనే మహిళకు 9 రోజుల క్రితం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో "నాన్ డీసెంట్ ఒజినల్ ఇస్ట్రెక్టమి" అనే క్లిష్టమైన గర్భాశయ సంబంధిత శస్త్ర చికిత్సను కడుపుపై ఎటువంటి కోత లేకుండా ఒక ప్రత్యేకమైన విధానాన్ని అవలంబించి విజయవంతంగా నిర్వహించారు. ఆ వ్యక్తి సంపూర్ణంగా కోలుకొని కృతజ్ఞత భావంతో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్, డాక్టర్ అపర్ణ గైనకాలజీ వైద్యులు, ఇతర వైద్య సిబ్బందిని పూలమాలలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెరుగుతుందని, ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తూ ఉంటే మరింత ప్రజలకు మంచి చేసే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

01 నుంచి 19 సంవత్సరాల వయస్సు కలిగిన వారందరికీ తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ఈ మేరకు జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో అల్బెన్ డజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో కరపత్రాలు, గోడప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నులి పురుగుల వల్ల పిల్లలలో ఎదుగుదల లోపించడం, మందబుద్ధి, రక్తహీనత, చదువుపై ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలకు వారు లోనవుతారని అన్నారు. దీనిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతియేటా రెండు పర్యాయాలు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 12వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని వసతి గృహాలు, విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, కిశోర బాలబాలికల సంఖ్యకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి అల్బెన్ డజోల్ మాత్రలు పంపిణీ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అన్నారు. ఏవైనా కారణాల వల్ల మాత్రలు తీసుకోలేకపోయిన వారికి ఫిబ్రవరి 19వ తేదీన అందజేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం నూటికి నూరు శాతం విజయవంతమయ్యేలా వైద్య, విద్యా శాఖతో పాటు ఐసీడీఎస్, సంక్షేమ శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, యాదిరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ మకరందు, జెడ్పి సీఈఓ గోవింద్, డీఆర్డీఓ చందర్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సుదర్శనం, జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఏబీవీపీ

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



విద్యా రంగ సమస్యలపై, విద్యార్థుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ ఆ సమస్యలను పరిష్కరించడంలో ప్రపంచంలోనే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అతి పెద్ద విద్యార్థి సంఘం గా గుర్తింపు పొందిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఏబీవీపీ యువజన వారోత్సవాలలో భాగంగా స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ జయంతీల సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజనోత్సవాల ముగింపు సమావేశానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో మానసిక, శారీరక ధృఢత్వం పెంపొందించే లక్ష్యంతో యువజనోత్సవాలు నిర్వహించడం అభినంద నీయమని, ప్రపంచంలోనే అతి పెద్ద స్టూడెంట్ ఆర్గనైజషన్ ఏబీవీపి అని, విద్యార్థి సమస్యల పై నిరంతరం పోరాడుతు లాఠీ దెబ్బలకు, పోలీస్ తూటలకు సైతం భయపడకుండా ప్రభుత్వలను నిలదీసే ఏకైక సంస్థ ఏబీవీపీ అని అన్నారు. విద్యార్థి సమస్యలే కాకుండా ఈ దేశం కోసం, ధర్మం కోసం విద్యార్థి దశనుంచే దేశ భక్తి, జాతీయత భావాలను పెంపోందించేదని, ఉగ్రవాదులకు భయపడకుండా ఒక్క పిలుపుతో వేలాదిగా తరలివచ్చి జమ్మూకాశ్మీర్ లోని లాల్ చౌక్ లో తివర్ణ పథకాన్ని ఎగురావేసి స్టూడెంట్ పవర్ అంటే న్యూసెన్స్ పవర్ కాదు.. నేషనల్ పవర్ అని నిరూపించిన ఘనత ఏబీవీపీ ది అని అన్నారు. పక్కనే ఉన్న జగిత్యాలలో రామన్న, గోపన్న మెట్టుపల్లి లో మధుసూదన్ లాంటి ఎందరో ఈ దేశం కోసం నమ్మిన సిద్ధాంతం కోసం భరత మాతకు తమ ప్రాణాలు అర్పించడం జరిగిందన్నారు. విద్యార్థి పరిషత్ లో పని చేయడం ఒక వరం తెలియకుండానే నాయకత్వ లక్షణాలు, దేశ భక్తి, సమాజం పట్ల ఆలోచించడం ఇవన్నీ విద్యార్థులకు తెలియకుండానే పెంపోందించుకుంటారని అన్నారు. ఇందులో పని చేసి ఉన్నత స్థానాలకు వెళ్లిన వారిలో చాలా మంది కేంద్ర మంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రులు, ఐఎస్, ఐపిఎస్ లు ఎంతో మందిని దేశానికి అందించిన ఘనత కూడా ఏబీవీపి దే అని, దేశానికి సేవ చేయాలంటే ఇండియన్ ఆర్మీలో పని చేయాలని, విద్యార్థి పరిషత్ లో పనిచేయాలనీ, ప్రపంచంలో నెంబర్ 1 స్థానంలో ఉంది అంటే ఈ సిద్ధాందానికి ఉన్న గొప్పతనం ఈ కాషాయ జెండాకు ఉన్న పవర్ అలాంటిదని అన్నారు. ముఖ్యంగా కాషాయ జెండా భుజాలపై మోస్తూ, నమ్మిన సిద్ధాంతం కోసం లాఠీలకు, తుటలకు భయపడకుండా పనిచేస్తున్న కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలుపుతు వారు చదువుకునే దశలో విద్యార్థి పరిషత్ లో పని చేయలేదనే బాధ ఉండేదని కానీ, సంఘం శాఖలో ఒకటైన వీ హెచ్ పీ లో 28 ఏళ్ళు పనిచేయడం తరువాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బిజెపి లో పని చేయడం, ఇప్పుడు ఎమ్మెల్యేగా ఇందూర్ కు సేవ చేసే అవకాశం రావడం నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు. క్రీడాకారులకు స్టేడియం నిర్మించేల కృషి చేస్తానని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇందూర్ జిల్లా ప్రముఖ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు నరేష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మనోజ్, విభాగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజ్ సాగర్, జిల్లా కన్వినర్ సునీల్, బిజెపి నాయకులు స్వామి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు

### సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలి

### వార్షిక మోబైలేజేషన్ - 2024 ప్రారంభ కార్యక్రమంలో

### పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగినవార్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

పోలీసు సిబ్బంది నిత్యం వ్యాయామం చేయడంతో పాటు పౌష్టికాహారం పై ప్రాధాన్యత ఇస్తూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగినవార్ సూచించారు. నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని ఆర్మ్డ్ రిజర్వు సిబ్బందికి వార్షిక మోబైలేజేషం-2024 శిక్షణ ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగినవార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ఈనెల 29 నుంచి ఫిబ్రవరి 10 వార్షిక మోబైలేజేషన్-2024 శిక్షణ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణ కాలంలో ఫిజికల్ ఎక్సర్సైజ్, యోగా, స్క్వాడ్ డ్రిల్, ఆమ్స్ డ్రిల్, ప్లాటూన్ డ్రిల్, లాఠీ డ్రిల్, వి.ఐ.పి ఎస్కార్ట్స్, మాబ్ ఆపరేషన్ డ్రిల్, బి.డి టీం పై అవగాహణ, ఆయుదాలపై అవగాహణ, ఫైరింగ్ ప్రాక్టిస్, హెచ్ఆర్ఎమ్ఎస్, సెర్మోనియల్ డ్రిల్ తదితర అంశాల పై తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రతి రోజు సాయంత్రం స్పోర్ట్స్ నిర్వహిస్తారని, సిబ్బంది ఎల్లప్పుడు ఫిజికల్ ఫిట్నెస్ ఉన్నప్పుడే చక్కగావిధులు నిర్వహిస్తారని తెలిపారు. అంతేకాకుండా సిబ్బంది తమ ఆరోగ్యం భాగుండడానికి శుభ్రమైన ఆహారం సరియైన సమయంలో తీసుకోవాలని, సిబ్బంది ఎల్లప్పుడు పాజిటీవ్ గా ఆలోచించాలని, ఎల్లప్పుడు సంతోషంగా ఉండాలని, ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో అలవర్చుకోవాలని సూచించారు. తమ జీవన విధానంలో ఎప్పటి కప్పుడు మార్పు దిశగా పయనించాలన్నారు. ఈ శిక్షణను సిబ్బంది చక్కగా సద్వినియోగ పర్చు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి ( ఎ.ఆర్) గిరిరాజు, ప్రోబేషనరి ఐ.పి.యస్., బి. చైతన్య రెడ్డి, హోమ్ గార్డ్సు ఎ.సి.పి పి.అరుణ్ కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీపాల్, శ్రీనివాస్, తిరుపతి, రమేష్, ఆర్.ఎస్.ఐ లు, ఎ.ఆర్. ఎస్. ఐలు, సిబ్బంది హాజరయ్యారు.

## డివిజనల్ పంచాయతీ అధికారి అకస్మిక తనిఖీ

టైమ్స్ ఆఫ్ వార్త. మెండోరా



దూదిగాం గ్రామపంచాయతీ రికార్డులను డివిజనల్ పంచాయతీ అధికారి వి శ్రీనివాస్ అకస్మికంగా తనిఖీ చేసినారు గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని సకాలంలోనే ప్రజలకు అందుబాటులో ఉండి సహకరించాలని అధికారి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సెక్రెటరీ శ్రీనివాస్. సీనియర్ భూమారెడ్డి కరోబారి నిలిష్ పాల్గొన్నారు..

## కేజీబీవీలో నాన్ టీచింగ్ వర్కర్స్ డిమాండ్లతో కూడిన క్యాలెండర్ ఆవిష్కరణ

### కనీస వేతనాలు, రెగ్యులరైజేషన్ కై పోరాడుదాం...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రెంజల్ కేజీబీవీలో సోమవారం ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నాన్ టీచింగ్, వర్కర్స్ డిమాండ్లతో కూడిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కేజీబీవీల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ కు ఇప్పటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. తమకు పీఎఫ్, ఈఎస్ఐ లాంటి ఆరోగ్య, ఉద్యోగ భద్రత లేదన్నారు. కనీస వేతనాలు అమలు కాక, శ్రమదోపిడికి గురవుతున్నామన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంచుతూ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెం.60 కూడా అమలు కావడం లేదని పని భారం పెరిగినా ఖాళీలు భర్తీ చేయడం లేదన్నారు. ఇంటర్ కాలేజీలుగా అప్ గ్రేడ్ ఐన కేజీబీవీల్లో పనిభారం మరింత తీవ్రంగా ఉందన్నారు. కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కేజీబీవీల్లో పనిచేసిన సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగాల్లో సర్వీస్ వెయిటేజీ ఇవ్వాలన్నారు కోరారు. ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్లు ఇవ్వాలని, కాలేజీలుగా అప్ గ్రేడ్ అయిన కేజీబీవీల్లో కుక్, స్వీపర్, అటెండర్, స్కావేంజర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. కంప్యూటర్, ఒకేషనల్ ట్రైనర్లకు ఫుల్ టైం వేతనాలు, ఏఎన్ఎంల నైట్ డ్యూటీలను 03రోజుల నుండి ఒక రోజుకు తగ్గించాలని, పదవీ విరమణ చేసిన వారికి గ్రాట్యూటీ చెల్లించాలన్నారు. చనిపోయిన వారి కుటుంబానికి 10లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల డిమాండ్లను తుంగలో తొక్కిన కేసీఆర్ సర్కారుకు గద్దె దింపామని, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో పై డిమాండ్ల సాధన కోసం యూనియన్ నాయకత్వంలో పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ రెంజల్ మండల అధ్యక్షులు ఎం సుజాత, ఉపాధ్యక్షులు మంజుల, కార్యదర్శి భారతి, సహాయ కార్యదర్శి లత, కోశాధికారి రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన మండల విద్యాధికారి నాగేశ్వరరావు....

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలంలోని కొయ్య గుట్ట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సోమ వారం మండల విద్యాధి కారి నాగేశ్వరరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపా ధ్యాయులు సమయ పాలన పాటించాలని, విద్యా ర్థులకు అర్థ మయ్యే రీతిలో బోధన చేయాలని అన్నారు. అనంతరం పాఠశాల రికార్డులను పరి శీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 30-01-2024



# వ్యవసాయ ఉత్పత్తిని మార్కెట్ కు అనుసంధానించే యంత్రాంగాన్ని అందించడమే లక్ష్యం



మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటు


రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

టైమ్స్ అఫ్ వార్త - సత్తుపల్లి

రైతులను, ప్రాసెసర్ లను, రిటైలర్ లను ఏకతాటిపైకి తెచ్చి, వ్యవసాయ ఉత్పత్తిని మార్కెట్ కు అనుసంధానించే యంత్రాంగాన్ని అందించడమే లక్ష్యంగా మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటు జరిగిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మంత్రి, సత్తుపల్లి మండలం బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ ను సందర్శించి, చేపట్టిన పనులు, ఇంకనూ కావాల్సిన సదుపాయాల గురించి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రూ. 70 కోట్ల అంచనా వ్యయంతో 2016 లో బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారని, మౌళిక సదుపాయాలు, కోల్డ్ స్టోరేజ్, పరిపాలనా భవన నిర్మాణాలు పూర్తయి, యూనిట్ల ఏర్పాటుకు ప్రాధమిక వనరులు అన్ని సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జీడిపప్పు, మామిడి ప్రాసెసర్లు వచ్చారని, త్వరలోనే అన్ని పంటలకు, కూరగాయలకు ప్రాసెసింగ్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. పండే పంటలు సరైన స్టోరేజి లేక పొలాల్లోనే చెడిపోతున్నట్లు, ఫుడ్ పార్క్ తెస్తే, ఇక్కడ స్టోరేజి చేసి, సంబంధ ఉత్పత్తులు తయారుచేస్తారని, దీంతో రైతులకు మేలు కలుగుతుందని మంత్రి తెలిపారు. ప్రతి పంట చేనులో వృధా కాకుండా కోల్డ్ స్టోరేజి లేకా ఫుడ్ ప్రాసెసర్ యూనిట్ కి వెళ్లేలా చూడాలని, దీంతో రైతు పండించిన పంటకు డిమాండ్ తో పాటు, నష్టం వాటిల్లకుండా ఉంటుందని ఆయన అన్నారు. ఈ రోజు ప్రపంచ దేశాలన్నీ మన వైపు చూస్తున్నాయని, ఏ దేశంలో ఏ పంటకు డిమాండ్ వుంది, ఎక్కడైతే మార్కెట్ బాగుంటుంది తెలుసుకొని అక్కడకు ఎగుమతి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పంట పండించే రైతు కన్నీరు పెట్టకూడదనే రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని మంత్రి తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ విషయమై ముఖ్యమంత్రి ఆలోచన చేసి, కొన్ని కంపెనీలతో ఒప్పందం చేసుకున్నారని ఆయన అన్నారు. మన దేశం, మన రాష్ట్రం, మన జిల్లాలో గోద్రెజ్ కంపెనీతో ఒప్పందం చేసుకున్నట్లు, పామాయిల్ విత్తనం దిగుమతి చేసుకునే అవసరం లేకుండా ఇక్కడే తయారుచేసుకునే చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. రైతులకు సరైన ధర, గిట్టుబాటు తో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. వచ్చే నెలలో మెగా ఫుడ్ పార్క్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని ఆయన తెలిపారు. ఫుడ్ పార్క్ లో విద్యుత్, ఇతర సమస్యలు ఉంటే వెంటనే పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీ పనులు త్వరలో పూర్తి కానున్నట్లు ఆయన తెలిపారు. రైతులు మేలు జరిగే సాంకేతికతను అలవర్చుకోవాలని మంత్రి అన్నారు. రాష్ట్రంలో ఉన్న 12500 రైతు వేదికల్లో స్క్రీనులు ఏర్పాటు చేసి, వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, ఆదర్శ రైతులతో ఇంటరాక్ట్ అయ్యేలా కార్యక్రమాలు రూపొందించనున్నట్లు తెలిపారు. ఇందులో రైతులు పాల్గొని, పంట దిగుబడి, మార్కెటింగ్ విషయమై సమాచారం, సలహాలు పొందవచ్చని, సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని మంత్రి అన్నారు. ఇట్టి విషయమై రైతులకు అవగాహన కల్పించాలని, ఈ దిశగా విస్తృత ప్రచారం చేయాలని మంత్రి తెలిపారు. అడవులు ధ్వంసం అయ్యాయని, పర్యావరణం దెబ్బతిందని, ఈ దిశగా ఆలోచన చేయాలని మంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతని, రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, అశ్వారావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ, పరిశ్రమల శాఖ జోనల్ మేనేజర్ పవన్ కుమార్, జిల్లా పరిశ్రమల అధికారి అజయ్ కుమార్, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, ఏసీపీ రామానుజం, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి




ప్రముఖ వైద్యులు కుమార స్వామి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

స్థానిక చిన్న గూడూరు మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో మహబూబాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ కుమారస్వామి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో సుమారు 200 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించగా సుమారు 60 మందికి పైగా షుగర్ నిర్ధారణ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న జీవన శైలి మనిషి యొక్క ఆరోగ్యం పై ప్రభావం చూపుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సలీమా గంగన్న, వైద్య సిబ్బంది శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బాన్సువాడలో శ్రీ మార్కండేయ స్వామి అర్ధ మండలి

21 రోజులు మాలాధారణ మహోత్సవం ప్రారంభం..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం తాడుకోల్ గ్రామంలోని శ్రీ భక్త మార్కండేయ మందిరంలో శ్రీ మార్కండేయ స్వామి మాల ధారణ అర్ధంమండలి మహోత్సవం సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ మందిరం ఆవరణలో కొయ్య గుట్ట కొండ నగేష్ గురుస్వామి ఆర్థిక సౌజన్యంతో స్వాములతో పాటు మార్కండేయ భక్తులకు అన్నప్రసాద వితరణ మహోత్సవం చేపట్టారు. అంతర్జాతీయ శ్రీ మార్కండేయ స్వామి మాల ధారణ దీక్షల మార్గదర్శకులు, వ్యవస్థాపక గురుస్వామి పద్మకులరత్నం చిలుక నరసప్ప పద్మశాలి ముఖ్య అతిథిగా విచ్చేసి మారదర్శకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కండేయుడు అందరివాడని అన్ని కులాలకు సంబంధించిన వ్యక్తులు మార్కండేయ మాలధారణ దీక్ష వేసి ఆరాధిస్తారని తెలిపారు. మండల దీక్ష 41 రోజులు, అర్ధమండలి దీక్ష 21 రోజులు, ఏకాదశ దీక్ష 11 రోజులపాటు మాలాధారణ వేస్తారని తెలిపారు. మార్కండేయుని దీక్ష వేయడంతో సకల శుభాలు కలుగుతాయని భరోసా వ్యక్తం చేశారు. మార్కండేయుని దీక్ష మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒరిస్సా, లాంటి ఐదు రాష్ట్రాలలో కొనసాగుతున్నాయని తెలిపారు. 2024 జనవరి ఒకటో తేదీన ప్రారంభమైన శ్రీ మార్కండేయ స్వామి మాలధారణ దీక్షలు ఫిబ్రవరి 12 మార్గశుద్ధ తదియ శ్రీ మార్కండేయ స్వామి జయంతి వరకు కొనసాగుతాయని తెలిపారు. బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ మందిరంలో సోమవారం రఘుపంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ మార్కండేయ స్వామి మాలాధారణ గురు స్వామి మండలి శ్రీనివాస్‌తో పాటు దీక్ష భక్తులు అందే చిరంజీవి, దూడెం మహేష్, అందోల్ విట్టల్, విష్ణువర్ధన్, సామల వాసుదేవ్, ధీరజ్, మండలి బాలరాజ్, చింతకింది సాయి, అందే సవిన్, కొండ నగేష్ తో పాటు పద్మశాలి సంఘం బాన్సువాడ ప్రముఖులు జిల్లా కాశీనాథ్, డాక్టర్ అచ్చుకట్ల జీవన్, గెం0ట్యాల బాలకృష్ణ, గాజుల రాజేశ్వర్ తో పాటు శ్రీ భక్త మార్కండేయ భక్తులు, పద్మశాలి సంఘం ప్రతినిధులు, మహిళలు, భక్తులు, పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అందజేసిన ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త చేతులమీదుగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేశారు. నిజామాబాదు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా, శిశు, దివ్యంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచిత సహాయ ఉపకారణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా దివ్యంగులైన మహేష్, ఖాసీఫ్ ఖాన్ కు ట్రై సైకిల్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని, వారి సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సౌందర్య, బిజెపి నాయకులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, ప్రభాకర్, ఆనంద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలి




టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ మధ్యకాలంలో ఏఐటీయూసీలో చేరిన నిజామాబాద్ ఓల్డ్ బస్టాండ్ ఆటో, జీప్ డ్రైవర్ల అడ్డాలో ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మోటార్ వెహికల్ యాక్ట్ లో తీసుకొస్తున్న సవరణలో భాగంగా హిట్ అండ్ రన్ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ చట్టం రవాణా రంగంలో పనిచేస్తున్న డ్రైవర్లకు ఓనర్లకు బిగించే చట్టం అన్నారు. ఈ కార్మికుడు కావాలని యాక్సిడెంట్ చేయరని, పొరపాటున ఎవరి వల్ల తప్పు జరిగినా వాహన డ్రైవర్ ను బాధ్యుడిని చేస్తూ ఏడు సంవత్సరాల జైలు, 10 లక్షలు జరిమానా విధించడం సరికాదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిరోజు వాహనాల ద్వారా పెట్రోల్, డీజిల్, స్పేర్ పార్ట్స్, ఫైనల్ ద్వారా వందల కోట్ల రూపాయలు వసూలు చేస్తూ వాహన డ్రైవర్ల క్షేమం కోసం నయా పైసా ఖర్చు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం ఆటో కార్మికుల ఉపాధి దెబ్బతీసిందని వారిని రోడ్డున పడేసింది అన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు అమలు చేస్తున్న ప్రభుత్వం ఆటో కార్మికులకు కూడా బీడీ వలె నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, ఇన్సూరెన్స్ బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని, విచ్చలవిడి చలానాలు బందు చేయాలని కోరారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్ మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి హనుమాన్లు, అధ్యక్షులు టీ. చక్రపాణి ఆటో యూనియన్ అధ్యక్షులు మహమ్మద్ అలీ, కార్యదర్శిఅజీజ్, నాయకులు మోహినిషా, ఎండి గౌస్, రమణయ్య, ప్రవీణ్, మోహన్ సలీం బేగ్ కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి నీ కలిసిన

బోర్లం గ్రామ బీడీ కార్మికులు.....



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలోని 64 మంది బీడీ కార్మికులు సోమవారం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి తో కలిసి తమ సమస్యలను వివరించడం జరిగింది. గత ప్రభుత్వంలో ఖాళీ స్థలం చూపించారే తప్ప, పట్టాలు ఇవ్వలేదని తమకు పట్టలు ఇప్పించాలని రవీందర్ రెడ్డి నీ కోరడం జరిగింది. వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి వెంటనే గృహ నిర్మాణ ,రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో ఫోన్లో మాట్లాడి పట్టాలు ఇప్పించాలని కోరడం జరిగింది. మంత్రి తక్షణ స్పందిస్తూ కామారెడ్డి కలెక్టర్ కి ఆదేశాలు జారీ చేసి త్వరలో బాన్సువాడకు వచ్చి పట్టాల పంపిణీ కార్యక్రమం చేస్తానని రవీందర్ రెడ్డి కి స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది. బీడీకార్మికుల చిరకాల సమస్య నెరవేరడంతో బీడీ కార్మికుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. బీడీకార్మికులు రవీందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రతాప్ సింగ్ , మాసానిశ్రీనివాస్ రెడ్డి, నార్ల రత్నకుమార్ నార్ల సురేష్ , కొత్తకొండ భాస్కర్ ,బోర్లంఎంపీటీసీ సభ్యురాలు శ్రావణి దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొబ్బూరు జనార్దన్ రెడ్డి, మద్దెల చెరువు గంగారం, ఎర్రోళ్ల సాయిలు(గడ్డి), మాజీ సదర్ మహబూబ్, అహ్మద్, వార్డ్ మెంబర్ హర్షద్ ఖాన్, సయ్యద్ మంజూర్, బీడీకార్మికుల నాయకురాలు సంగంకవిత, మంద వీణ, సంగం సుజాత, తడకపల్లివిజయ, మందసవిత,టేకుల లక్ష్మి, జగడం భాగ్యలక్ష్మి, బ్యాగరిసుజాత, గైనికాడి లలిత, సూరంపల్లి లావణ్య, మాజీసర్పంచి రూప్ సింగ్ గుజ్జరిగంగారం ,తిరుమలాపూర్ ప్రభాకర్, తదితరులు, పాల్గొన్నారు.

## కామ్రేడ్ వేములపల్లి కిరణ్ కుమార్ 31వ స్మారక జిల్లా స్థాయి చెస్ పోటీలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) తొలి కన్వీనర్ కామ్రేడ్ వేములపల్లి కిరణ్ కుమార్ 31వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 31న జిల్లాస్థాయి చెస్ పోటీలను నిర్వహిస్తున్నామని పివైఎల్ జిల్లా అధ్యక్షుడు వనమాల సత్యం తెలిపారు. ఈ సందర్భంగా నీలం రామచంద్రయ్య భవన్ లో పి.వై.ఎల్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాల బాలికలు పోటీలలో పాల్గొనవచ్చని, ఎంట్రీ ఫీజు 100 రూపాయలు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు అందజేయబడతాయని తెలిపారు. ఎంట్రీల కోసం వనమాల సత్యం జిల్లా అధ్యక్షులు నిజామాబాద్ సెల్ నెంబర్ 9059776869,జి. శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి బోధన్ సెల్ నెంబర్ 9618936156, వి. సాయినాథ్ డిచ్పల్లి సెల్ నెంబర్ 9963726979,బి. ప్రిన్స్ ఆర్మూర్ సెల్ నెంబర్ 9494939230,సపా మోహన్ కోచ్ సెల్ నంబర్ 9553636899 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు. క్రీడా పోటీల అనంతరం సాయంత్రం 5 గంటలకు వర్ధంతి సభ జరుగుతుందన్నారు. కావున ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రీడాకారులు, యువకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ నాయకులు రమేష్, భాస్కర్, రాజు, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీలకు ఇన్చార్జిలుగా ప్రధానోపాధ్యాయులను




నియమించడాన్ని ప్రభుత్వం విరమించుకోవాలి

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఇన్చార్జీలుగా ప్రధానోపాధ్యాయులకు కేటాయించడాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ చిత్రా మిశ్రాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి, నగర అధ్యక్షుడు ఎస్కే. అషర్ మాట్లాడుతూ, ఇప్పటికే ఇన్చార్జి మండల విద్య అధికారులు, ప్రధానోపాధ్యాయులతో మధ్యాహ్న భోజనం పథకాలతో విద్యార్థుల కు అందవలసిన తరుణంలో విద్య అందకుండా ఉందన్నారు. ఇటువంటి ఇన్చార్జి పాలన వ్యవస్థలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు చదువు పరిపూర్తిగా చెప్పలేక పోతున్నారన్నారు. అటు మధ్యాహ్న భోజన పథకానికి ఇన్చార్జిలుగా వ్యవహరిస్తూ, ఇటు పరిపూర్తిగా విద్యార్థులకు విద్యను అందించలేకపోతున్నారు. కాబట్టి వెంటనే మధ్యాహ్న భోజన పథకానికి ప్రధానోపాధ్యాయులను ఇన్చార్జిగా తొలగించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఇన్చార్జి బాధ్యతలు కూడా ప్రధానోపాధ్యాయులకు ఇవ్వడం ద్వారా పూర్తిస్థాయిలో విద్యను విస్మరించడమే పూర్తిస్థాయిలో విద్యను విద్యార్థులకు అందకుండా నష్టపరచడమే అవుతుందని తెలిపారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వము విరమించుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. పూర్తి స్థాయిలో ప్రధానోపాధ్యాయులను మండల విద్యాధికారులను నియమించాల్సిందిగా డిమాండ్ చేశారు. లేదంటే విద్యా

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
30-01-2024


# ఆరేళ్ల కల సాకారమైన వేళ...!



## మంత్రి పొంగులేటి చొరవతో అప్పలనర్సింహాపురానికి బస్సు సర్వీస్

### హర్షం వ్యక్తం చేసిన స్థానిక ప్రజలు

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

నెలకొండపల్లి మండల పరిధి లోని అప్పలనర్సింహాపురం గ్రామస్తుల ఆరేళ్ల కల మంత్రి పొంగులేటి చొరవతో సాకారమైంది. గత ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు తమ గ్రామానికి బస్సు సర్వీస్ ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని చెబుతూ ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి దృష్టికి ఆదివారం తీసుకువెళ్ళారు. వెంటనే ఆయన ఆర్టీసీ అధికారులతో మాట్లాడారు. గ్రామస్తుల కోరిక మేరకు బస్సు సర్వీస్ ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన అధికారులు బస్సు సర్వీస్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. సోమవారం ఉదయాన్నే ఆ గ్రామానికి బస్సు రావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో ఎనికె జానకి రామయ్య, మన్నే నగేష్, శీలం పెద్ద వెంకటేశ్వర్లు,పుసులూరి విశ్వ నాథం,పెంటమాల అశోక్,వెంపటి స్వామి, అయినాల భాస్కరరావు తదితరులు ఉన్నారు.

## కెసిఆర్ ప్రభుత్వం అధికారం లో ఉన్నప్పుడు సర్పంచులుగా ఎన్నిక అవడం అదృష్టం

### జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు .



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

సోమవారం నాడు చింతకాని మండల పరిషత్ కార్యలయం ఈ నెల 31 వ తేదీతో సర్పంచుల పదవి కాలం ముగియడం తో వారికి ఏర్పాటు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచులను సన్మానించారు .కెసీఆర్ దేశం లోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణా రాష్ట్ర సర్పంచులకు అభివృద్ధి చేసే అవకాశం కల్పించారు అని మీ సమయంలోనే ఎక్కువ శాతం సీసీ రోడ్లు, పల్లే ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, రైతు వేదికలు, డ్రైనేజ్ లకు పెద్ద యెత్తున నిధులు విడుదల చేసి అభివృద్ధి మీ చేతుల మీదుగా జరిగే అదృష్టాన్ని కల్పించారు అని భవిష్యత్తులో మరింత ఉన్నతస్థానం లో మీరందరూ ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ పూర్ణయ్య ,జడ్పిటిసి తిరుపతి కిషోర్ ,ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈ ఓ ఆర్ డి మల్లెల రవీంద్ర ప్రసాద్ వివిధ గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీ సభ్యులు ,గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్




టైమ్స్ అఫ్ వార్త మెదక్

మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజల నుండి ప్రజావాణి నిర్వహించి వినతులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్వీకరించారు. జిల్లా కలెక్టర్ రేట్ కు జిల్లా నలుమూలల నుండి ప్రజలు తమ సమస్యలను విన్నవించేదుకు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భూముల సమస్యలు, పింఛన్లు, ఇల్లు నిర్మాణం, ఇతర సమస్యలను విన్నవించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, డి ఆర్ ఓ పద్మ శ్రీ, జిల్లా అధికారులు శ్రీనివాస్, విజయశేఖర్ రెడ్డి, గోవింద్, మున్సిపల్ కౌన్సిలర్ లు, ఇంజనిర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సమావేశానికి రాని అధికారులపై చర్యలు తీసుకోండి




ఎంపీడీవోకి ఎమ్మెల్యే సూచన.

టైమ్స్ ఆఫ్ వార్త- బిచ్కుంద.

ఆర్ అండ్ బి ఆర్ డబ్ల్యు ఎస్ వైద్యశాఖ ఉపాధి హామీ పథకం అధికారులు సమావేశానికి రాకపోవడం సమాచారం కూడా ఇవ్వకపోవడంపై దుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు అగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఈరోజు జుక్కల్ మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ యశోద నీళ్లు పటేల్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నియోజక వర్గంలోని సమస్యలు మరియు ప్రజలకు అందుతున్న సేవలు,సంక్షేమ పథకాలపై చర్చించారు.కొన్ని శాఖల పనితీరు పట్ల ఎమ్మెల్యే గారు అసహనం వ్యక్తం చేశారు.అధికారులు,ఉద్యోగులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉ ఒండి సమస్యలు పరిష్కరించాలని సూచించారు.విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు.నియోజకవర్గంలోని పాఠశాలలో డిజిటల్ తరగతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.పెండింగ్ లో ఉన్న రోడ్లు మరియు సెంట్రల్ లైటింగ్ పనులు త్వరలోనే మొదలుపెడుతామని అన్నారు.వ్యవసాయ శాఖ,విద్యుత్ శాఖ,విద్యా శాఖ మరియు ఇతర శాఖల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ నెల ఆఖరితో సర్పంచుల పదవీకాలం ముగుస్తుండటంతో, ఈ ఐదేళ్ల పదవీ కాలంలో ప్రజలకు వారు అందించిన సేవలకు ధన్యవాదాలు తెలిపారు.ఇక నుండి వారి పదవీ లేకపోయినా వారికి తగిన గుర్తింపు, ప్రాముఖ్యత ఉంటుందని,నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు అయ్యి తనకు సహకరించాలని కోరారు.సమావేశంలో ఉపాధ్యక్షులు ఉమాకాంత్ కులకర్ణి జడ్పిటిసీ లు, ఎంపీటీసీలు సర్పంచులు, అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## వివాహ విందు వేడుకకు హాజరైన

### టిపిసిసి సభ్యులు కాసుల బాలరాజు....



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శాఖ కుమారుని వివాహ విందు వేడుక నిజామాబాద్ నగరంలోని ఇంపీరియల్ గార్డెన్ లో నిర్వహించడం జరిగింది.ఈ వివాహ విందుకు టీపీసీసీ సభ్యులు కాసుల బాలరాజ్ తన అనుచర గణంతో కలిసి హాజరై నూతన వరుని ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ కాలేక్,లాయర్ రమాకాంత్ కులకర్ణి, సీనియర్ కాంగ్రెస్ లీడర్ షేక్ అజీమ్,రఫుల్ల,డాక్టర్ వాజిద్ తోపాటు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## సోమలింగేశ్వర ఆలయం అభివృద్ధి పనులు ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రానికి అతి సమీపంలో ఉన్న సోమలింగేశ్వర శివాలయం అభివృద్ధి పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మకర్త పోచారం శంభు రెడ్డి ఆధ్వర్యంలో పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. మన సొంత ఖర్చులతో అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నారు. పురాతన ఆలయం పై రాతి కట్టడాల మధ్యలో సలాకులు వేసి సీసీ రూఫ్ వేయడం జరిగింది. అలాగే ఆలయం చుట్టుపక్కల గ్రానైట్ వేసే పనులు ప్రారంభమయ్యాయి. నూతన పెయింటింగ్, సాలారం నిర్మాణం తో పాటు ఇతరత్రా అభివృద్ధి పనులు శివరాత్రి ఉత్సవాలలోపట పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తెచ్చే విధంగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన పురాతన ఆలయం అభివృద్ధి చెందిన పట్ల శివ భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. లోక సృష్టికర్త, పరంపిత శివుని అనుగ్రహం కరుణాకటాక్షములు ఎల్లవేళలా పరిగె వంశీయులు, పోచారం కుటుంబ సభ్యుల పైన ఉండాలని అందరం కోరుకుందాం.

## సిద్దిపేట్ ఎమ్మెల్యేపై మండిపడ్డ మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్



టైమ్స్ అఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ పత్రిక సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావుపై మండిపడ్డారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నా మాజీ మంత్రి హరిష్ రావు మెదక్ జిల్లా నుండి ప్రభుత్వ కార్యాలయాలను సిద్దిపేటకు తరలించారని, ఇప్పుడు మెదక్ అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కడుతారని, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అందుబాటులో ఉంటామని తెలిపారు.

## సర్పంచులుగా మళ్లీ కలుస్తామో లేదో అందరం కలిసి ఒక ఫోటో దిగితే పోయే



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల సర్పంచుల సన్మాన కార్యక్రమం అనంతరం రాబోయే కాలంలో మనమంతా ప్రజాప్రతినిధులుగా తిరిగి ఎన్నిక అవుతామో లేదో, మరలా కలుస్తామో లేదో అని మండల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు , గ్రామ కార్యదర్శులతో కలిసి సర్పంచులు ఫోటో దిగారు.కార్యక్రమంలో ఎంపీపీ పూర్ణయ్య ,జడ్పిటిసి తిరుపతి కిషోర్ ,ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈ ఓ ఆర్ డి మల్లెల రవీంద్ర ప్రసాద్ వివిధ గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీ సభ్యులు ,గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు

## పాతర్లపాడుకు ఆర్టీసీ సౌకర్యం కల్పించాలని కలెక్టర్కు వినతి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ కు గ్రామ ఉపసర్పంచ్ మరియుజి మండల టిడిపి నాయకులు అయిన తేలు కుంట్ల శ్రీనివాసరావు వినతి పత్రం అందజేశారు .గ్రీవెన్స్ డే సందర్భంగా అందజేసిన వినతి పత్రానికి కలెక్టర్ వెంటనే స్పందించి ఆర్టీసీ డిఎంకు తగు చర్యలు తీసు కోవాల్సిందిగా ఆదేశించారు .అదే విధంగా పాతర్లపాడు గ్రామంలో పశువుల బోన్లు ట్రె వి సులు రెండు ఎస్సీ కాలనీకి ఒకటి గ్రామములో ఒకటి మంజూరు చేయాల్సిందిగ ఉప సర్పంచ్ తేలుకుంట్ల శ్రీనివాసరావు విజ్ఞాపన పత్రం ద్వారా కోరినారు. కలెక్టర్ వెంటనే స్పందించి జిల్లా పరిషత్ సీఈవో గారి ద్వారా ఫైల్ అడిగి శాంక్షన్ చేయమని సీఈఓ ని ఆదేశించారు.కలెక్టర్కు తేలుకుంట కృతజ్ఞతలు తెలిపారు.

## అదృశ్య మైన వ్యక్తి శవమై కనిపించాడు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.



మాక్లూర్ మండల మామిడిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అదృశ్యవై , శవమై కనిపించిన ఘటన వెలుగు చూసింది. మాక్లూర్ ఎస్ ఐ సుదీర్ రావు తెలిపిన ప్రకారం వివరాలు ఇలాయున్నాయి. మాక్లూర్ మండల మామిడిపల్లి గ్రామానికి చెందిన పల్లెపు మైషయ్య వయస్సు 65 నుండి 70 సం. రాలు. గత 4 రోజులక్రితం రోజుమాదిరిగానే మేకలు మేపటానికి వెళ్ళాడు. ఆరోజు మేకలు మాత్రము ఇంటికి వచ్చిన, మైషయ్య మాత్రము ఇంటికి రాలేదు.కుటుంబసభ్యులు బంధువుల ఇంటిలో మైసయ్య కనుకున్న ఆచూకీ లభించలేదు. దీనితో మాక్లూర్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.4 రోజులైనా ఎలాంటి సమాచారం లబించక కపోవడముతో మైషయ్య కుమారులు అడవి ప్రాంతములో వెతుకు చుండగా శవమై కనిపించాడు. దీనితో పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు వచ్చిచూసేసరికి మృతుని పక్కలో కర్ర పొడిచి హత్యచేసినట్లు ఆనవాలుయున్నాయి. మృతునికి భార్య ఎల్లవ్వ 4 గురు కుమారులున్నారు ఎల్లయ్య కుమారుని పిర్యాదుమేరకు సంఘటన స్థలానికి, మాక్లూర్ ఎస్ ఐ సుదీర్ రావు తోపాటు ఎ సి పి కిరణ్, సి ఐ సతీష్, చేరికొని పరిశీలించి, మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేసి హంతకులను పట్టుకుంటామని తెలియజేశారు.

## కలెక్టర్ కార్యాలయం ముందు గొల్ల కుర్మల మహాధర్నా



టైమ్స్ అఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ రేట్ కార్యాలయం ముందు గొల్ల కురుమలు గొర్రెల పంపిణి కార్యక్రమం పేరిట గొల్ల కురుమ మహాసభ రాష్ట్ర నాయకులు మురళి యాదవ్ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. గొర్రెల పంపిణి పేరిట వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇవ్వాలని, లేనిపక్షంలో రెండో విడత గొర్రెలు పంపిణి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మహా ధర్నాలో వివిధ మండలాల నుండి భారీగా గొల్ల కురుమ యాదవులు తరలివచ్చారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట బిక్కేరు వాగు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ను స్పెషల్ బ్రాంచ్ ఆఫీసర్ సుదర్శన్ గ్రామస్తుల సమాచారం మేరకు ఇసుక ట్రాక్టర్ ని పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పచెప్పారు.

TIMES OF VARTHA (30-01-24)fffFB_times of varha main (13-2).qxd 1/30/2024 6:54 AM Page 5



# ప్రాక్టికల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి

### జిల్లా ఇంటర్ విద్యా అధికారి రఘురాజ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఇంటర్ విద్యార్థి రఘురాజ్ అన్నారు. సోమవారం నిజామాబాద్ ప్రభుత్వ బాలుర ( ఖిల్లా) కళాశాలలో ప్రభుత్వ,అన్ని రెసిడెన్షియల్ కళాశాలల, ప్రైవేటు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని మొత్తం జనరల్ విద్యా ర్థులకు 55 పరీక్ష కేంద్రాలలో,ఒకేషనల్ విద్యార్థులకు 20 పరీక్ష కేంద్రాలలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వ హించడానికి ప్రయోగశాలలు సిద్ధం అయ్యాయని అన్నారు. ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించి జవాబు పత్రాలను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయం నుంచి అన్ని కళా శాలలకు పంపడం జరుగుతుందని అన్నారు. ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని జనరల్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు,ఒకేషనల్ మొదటి,సంవత్సరం విద్యార్థులకు పరీక్షలను నిర్వహించేందుకు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు,రెండవ సంవత్సరం విద్యార్థులకు వేరు వేరుగా బ్యాచుల వారీగా పరీక్షలు నిర్వహించడానికి ప్రయోగశాలలను సిద్ధం చేయాలని ఆదేశించారు. మొత్తం మూడు విడుతలుగా ప్రయోగ పరీక్షలను ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్ విద్యా అధికారి అన్నారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటారని ఏ సమస్య అయినా పరీక్షల నిర్వహణ కమిటీ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ప్రయోగ పరీక్షలు నిర్వహించేందుకుగాను ఎగ్జా మినర్ల నియామకాలను చేపడుతుందని ఆయన తెలియ జేశారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు హాల్ టికెట్లను ఇదివరకే బోర్డు ఆన్ లైన్ లో ఆయా కళాశాలలలో అందుబాటులో ఉంచిందని,విద్యార్థులకు హాల్ టికెట్లను పంపిణీ చేయాలని,అన్ని కళాశాలల ప్రిన్సిపాల్ లను జిల్లా ఇంటర్ విద్యాధికారి ఆదేశించారు. పరీక్షలలో పాల్గొనే విద్యార్థులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా వారిని మతించాలని ఆదేశించారు. ప్రయోగ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులకు, అధ్యాపకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కళాశాలలలో భౌతిక అవసరాలు తీర్చుకునేందుకు మంచి నీటి వసతి,మరుగు దొడ్ల ఏర్పాట్లను పూర్తి చేయాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముంద స్తుగానే ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. పరీక్ష పత్రాలను ఆన్ లైన్ లో డౌన్లోడ్ చేసుకునేందుకు పరీక్షల నిర్వహణ ఎగ్జామినర్లకు కోడ్ పంపడం జరుగు తుందని,కోడ్ ఆధారంగా ప్రశ్న పత్రాలను పరీక్షకు ముందు డౌన్లోడ్ చేసుకోవాల్సి ఉంటుందని తెలియజేశారు. జనరల్ విద్యార్థులు మొత్తం 17,950 మంది, ఒకేషనల్ విద్యార్థులు మొదటి సంవత్సరం 2,397 మంది రెండవ సంవత్సరం విద్యర్థులు 1,991 మంది పరీక్షలకు హాజరు కానున్నారని తెలియజేశారు. పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు రవి కుమార్,రజియుద్దిన్ అస్లాం,దేవరాం కూడా ప్రయోగ పరీక్ష నిర్వహణపై ఆయా కళాశాలల ప్రిన్సిపల్‌లకు సూచనలు, సలహాలు, నిర్వహణ, ప్రయోగ పరీక్షల ప్రక్రియను వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు నరసయ్య,బాలుర కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ గోపాల్ సమావేశంలో పాల్గొన్నారు.

# .ప్రజావాణిలో వినతులు స్వీకరించిన డిఆర్ డిఓ సాయన్న



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు అర్జీలు అందజేయగా,ఉన్నతాధికారులు స్వీకరించి పరిష్కారానికి ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ డిఓ సాయన్న, కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్, సూపరిండెంట్ సాయి భుజంగరావు ప్రజల నుంచి దంఖాస్తులు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి,సకాలంలో వాటినిపరిష్కరించాలని కోరారు. రెవెన్యూ శాఖకు 38,ఉపాధి కల్పన కార్యాలయానికి 3,జిల్లా పంచాయతీ కార్యాలయానికి 11,ఎస్పీ కార్యాలయలం 4,మున్సిపల్ కార్యాలయానికి 2,హౌజిల్లా ఉపాధి కల్పన, గిరిజన సంక్షేమంకు 3 చొప్పున,గృహ నిర్మాణం,లీడ్ బ్యాంక్, పరిశ్రమల,ఎక్సైజ్,జిల్లా మహిళ,శిశు సంక్షేమం కోసం ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 68 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్,ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# టీఎన్జీఓ కన్నేపల్లి మండల యూనిట్ అధ్యక్షుడిగా పల్లి లక్ష్మణ్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని కన్నేపల్లి మండల యూనిట్ తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (టిఎన్జిఓ) యూనియన్ నూతన అధ్యక్షునిగా పల్లె లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యూనియన్ జిల్లా శాఖ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల అధికారి కూర్మాచలం శ్రీనివాస్ పర్యవేక్షణలో మండల నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో అధ్యక్షుడిగా పల్లి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా చల్లూరి గోవర్ధన్, కార్యదర్శిగా కందూరి పద్మనాభం, సంయుక్త కార్యదర్శి (మహిళ)గా అలేఖ్య, కార్యనిర్వాహక కార్యదర్శిగా వొల్లల కిషన్ రావు, కోశాధికారిగా ఎం వెంకటేశ్వర్, ప్రచార కార్యదర్శిగా దుర్గం వెంకటేష్, ఈసి సభ్యులుగా బి అశోక్, ఆర్ బాపు లు ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు గడియరం శ్రీహరి, జిల్లా కార్యదర్శి భూముల రాంమోహన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపు లు హాజరై, నూతన కమిటీ సభ్యులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎన్నికలను ఏకగ్రీవంగా, సజావుగా నిర్వహించిన ఎన్నికల అధికారి కూర్మాచలం శ్రీనివాస్ ను సైతం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జిఓ సభ్యులు కుమార్, అంజయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మూగ జీవాలపై ప్రేమ, దయ, కరుణ చూపాలి



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

భూమ్మీద మనుషులతో పాటు జీవనం సాగిస్తున్న జంతువుల పట్ల, ప్రేమ, దయ, కరుణ చూపాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జంతు సంక్షేమ పక్షోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జంతువులను హింసించరాదని అన్నారు. జంతు హింస నివారణ,జంతు సంరక్షణపై ఈ 14 నుండి 30 వరకు జంతు సంక్షేమ పక్షోత్సవాలు నిరహిస్తున్నమని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జంతు సంక్షేమ పట్ల అవగాహన పెంపొందించుకొని,మూగజీవాల పట్ల జాలి,దయ కలిగి ఉండాలనికోరారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులలో జంతు సంక్షేమ పట్ల అవగాహన పెంపొందించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి సింహ రావు, జిల్లా రవానాధికారి వాణి,జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి బావయ్యా, పశు సంవర్ధక అధికారులు రవికిరణ్,సంజజ్,శ్రీనివాస్,మహేష్,జంతు సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# లహరి బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే...

### ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని బస్సులు ఏర్పాటు చేస్తాం...

### లహరి బస్సులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలి...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని కొత్త బస్సులు ఏర్పాటు చేస్తామని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల సౌకర్యార్థం బోధన్ నుండి నెల్లూరు, ఒంగోలు నగరాలకు వెళ్లేందుకు లహరి నాన్ ఏసీ స్లీపర్ బస్సులను టీపీసీసీ ఉపాధ్యక్షులు తాహెర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, డీసీసీ డెలిగేట్ గంగాశంకర్ లతో కలిసి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. నెల్లూరు ,ఒంగోలు వెళ్ళే వారికి ఈ బస్సులు ఎంతో సౌకర్యంగా ఉంటాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఆర్టీసీ సంస్థను విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రయాణికులకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో 2000 బస్సులను సమకూరుస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులతో కలిసి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి లహరి బస్సులో ప్రయాణించారు. ముందుగా ఆర్టీసీ రీజియనల్ మేనేజర్ జానీరెడ్డి, డిప్యూటీ ఆర్ఎం, డిపో మేనేజర్ శ్రీనివాస్ లతో కలిసి బస్ స్టాండ్ ను పరిశీలించి అక్కడి విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజగౌడ్, ఏసీపీ కిరణ్ కుమార్, తహసీల్దార్ గంగాధర్, సీఐ వీరయ్య, నాయకులు పాషా, తూము శరత్ రెడ్డి, దాము,ప్రమోద్,నవీన్, తదితరులు ఉన్నారు.

# మున్నూరు కాపుల ఐక్యతకు కృషి చేద్దాం

### - మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు రామిశెట్టి సైదయ్య



టైమ్స్ అఫ్ వార్త చంద్రుగొండ

మున్నూరు కాపు సంఘం ఐక్యతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు రామ్ శెట్టి సైదయ్య పిలుపునిచ్చారు. సోమవారం తిప్పనపల్లి మున్నూరు కాపు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇటీవల మున్నూరు కాపు సంఘం ఉద్యోగ విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైన అలంకార నరసింహారావును ప్రత్యేకంగా శాలువాతో సత్కరించి అభినందించారు. ఉద్యోగ సంఘానికి రాష్ట్ర కార్యదర్శి కావడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల ప్రధాన కార్యదర్శి వెలగల మధు, మున్నూరు కాపు సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు జ్యోతి దర్గయ్య, ప్రధాన కార్యదర్శి పసుపులేటి క్రాంతి కుమార్, ఉపాధ్యక్షులు అంచ్చ సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ఆకుల లక్ష్మీనారాయణ, సంఘం సీనియర్ నాయకులు అంచ అప్పారావు, అంచ యాదయ్య, సుంకర రామారావు, వీరయ్య, జ్యోతి కోటేశ్వరరావు, పసుపులేటి నాగరాజు, రామిశెట్టి శ్రీనివాసరావు, బాల ప్రసాద్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, అంచ శ్రీను, రామ్ శెట్టి నాగేశ్వరరావు,జ్యోతి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధికారిక పర్యటనలో రోటరీ 3150 గవర్నర్ డాక్టర్ బుసిరెడ్డి శంకర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ కు రోటరీ అంతర్జాతీయ 3150 గవర్నర్ డాక్టర్ శంకర్ రెడ్డి బుసిరెడ్డి అధికారిక పర్యటన చేశారు. క్లబ్ ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. మొదటగా స్థానిక బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాల తరపున గుపన్పల్లి ప్రభుత్వ పాఠశాలకు శీతల నీటి యంత్రన్ని అలాగే నోటు పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. తదనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కుమార్ గల్లి లోని పాఠశాల గదులకు కిటికీలను, తలుపులను,ఐరన్ వి ఫిట్టింగ్ చేసిన వాటికి ఆవిష్కరించారు. తదనంతరం మాధవ్ నగర్ లో గల ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్ రోడ్ లో బస్ స్టాప్ లో బస్సు షెల్టర్ ను ఆవిష్కరించారు. దీంతపాటు స్థానిక కృష్ణ హోటల్లో ఏర్పాటు చేసిన క్లబ్ డైరెక్టర్ల సమావేశం,అనంతరం తమ తమ వృత్తులలో ప్రత్యక్షంగా,పరోక్షంగా సమాజానికి సేవ చేస్తున్న వారిని గుర్తించి ఒకేషనల్ ఎక్సెలెన్స్ అవార్డ్స్ ను అందజేశారు. అవార్డులు పొందిన వారిలో స్థానిక చిత్ర కళాకారుడు మహాదేవ్,ప్రకృతి వ్యవసాయ దారుడు చిన్ని కృష్ణుడు, నిజామాబాద్ కు చెందిన ప్రముఖ సంగీత దర్శకుడు,సింగర్ విజయ్ ఆయిల్నేని,ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ విశాల్ ఆకుల, డిప్యూటీ తాహసిల్దార్,సైక్లింగ్ అసోసియేషన్ నిజామాబాద్ ప్రధాన కార్యదర్శి భూలోకం విజయకాంత్ రావ్ లను ఘనంగా మెమెంటు, శాలువలతో సత్కరించారు. తదనంతరం సభ్యులూ, ప్రముఖులతో ఏర్పాటు చేసిన సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ నిజామాబాద్ క్లబ్ 70 సంవత్సరాల సీనియర్ క్లబ్ అని, నిజామాబాద్ కు అనేక రకాలుగా సేవలందిస్తూ ముందుకు వెళుతున్నదని,ఇక ముందు పెద్ద మొత్తంలో జిల్లాకి సేవ చేయడానికి ప్రణాళిక రూపొందిస్తుందని అధ్యక్ష కార్యదర్శులకు, వారి సహచర బృందాన్ని అభినందించారు. అధికారిక పర్యటనకు విచ్చేసిన గవర్నర్ ను క్లబ్ తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రామకృష్ణ,ప్రధాన కార్యదర్శి ఎన్. ప్రసన్నకుమారి, గౌరవ అతిథి వి. శ్రీనివాసరావు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాల లైబ్రరీకి బీరువా వితరణ




టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రాన్ని బోధిస్తున్న ఉపాధ్యాయురాలు మీనా భూషణ్ రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి వారి ఆధ్వర్యంలో దేవునిపల్లి పాఠశాల లైబ్రరీకి సుమారు 6000/- రూ. లు విలువ చేసే బీరువాను అందజేసారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు పి.సత్యం, ప్రధాన కార్యదర్శి రాజ నర్సింహ రెడ్డి, జైపాల్ రెడ్డి, నవీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాకిషన్, శ్రీనివాస్, మాధురి, భవాని, కరుణ, సి ఆర్ పి కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి చెక్కును అందజేసిన ఎంపీ అరవింద్





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని బీజేపీ పార్టీకి చెందిన ఓ బూత్ లెవెల్ కార్య కర్త ఇటీవల మరణించగా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో బూత్ స్థాయి సభ్యుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ నిధి నుండి బాధిత కుటుంబానికి ఎంపీ ధర్మ పురి అర విండ్ లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన బూత్ సభ్యుడు కళా రామ చందర్ అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో కళా రామచందర్ తల్లికి ఎంపీ అరవింద్ ఒక లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ. బీజేపీ పార్టీ కార్య కర్తలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల అధ్యక్షులు కోలా ఇంద్ర కరణ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ సాయి,బూత్ అధ్యక్షులు కటకంఅరుణ్,కల్యాణ్, పాల్గొన్నారు.

# కన్నా ప్రచారంపై రాళ్లదాడి

### తీవ్రంగా ఖండించిన ప్రత్తిపాటి

**పల్నాడు:** మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ప్రచారంపై వైసీపీ రాళ్ల దాడిని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తీవ్రంగా ఖండించారు. వైసీపీ రౌడీలు, గంజాయి స్మగ్లర్ల పార్టీ అని మరోసారి నిరూపితమైందని విమర్శించారు. రౌడీయిజం, భౌతికదాడులతో ప్రతిపక్షాలను భయపెట్టాలని చూస్తున్నారన్నారు. తొండపి ఘటనకు పూర్తి బాధ్యత మంత్రి అంబటి , వైసీపీ నాయకత్వానిదే అని అన్నారు.

# క్యారమ్స్ విజేతలు సందీప్, అరవింద్ బాలాజీ



టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ స్పోర్ట్స్

జర్నలిస్టు మల్లెపూల నరేంద్ర స్మారకార్థం నిర్వహించిన క్యారమ్స్ పోటీలలో కె. సందీప్, అరవింద్ బాలాజీ విజేతలుగా నిలిచారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ హాల్లో నిర్వహించిన ఈ పోటీలలో ప్రాతినిధ్యం వహించిన వారిలో ఒకవైపు నుంచి కొర్ణ సందీప్, అరవింద్ బాలాజీ వరస విజయాలతో ఫైనల్ కు చేరుకోగా మరోవైపు నుంచి రాజ్ కుమార్, రాజ్ కుమార్ వరుస విజయాలతో ఫైనల్ కు దూసుకెళ్లారు. బెస్ట్ ఆఫ్ త్రీ విధానంలో నిర్వహించిన ఈ టోర్నీలో ఈ రెండు జోడి ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో రెండు సెట్లు గెలుచుకున్న సందీప్, బాలాజీ ల జోడి విజయం సాధించి టోర్నీ ఛాంపియన్గా నిలిచారు. రాజ్ కుమార్ ల జోడి రన్నరప్ గా నిలిచారు. గెలుపొందిన విజేతలను నిజామాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. నర్సింగరావు అభినందించారు. టోర్నీ కో కన్వీనర్ మల్లెపూల నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు క్యారమ్స్ ఇన్చార్జిగా జయపాల్, జి. ప్రమోద్ గౌడ్ వ్యవహరించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
30-01-2024


# ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి సత్వర పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరం "గ్రీవెన్స్ డే" లో అర్జీదారుల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి తగు చర్య నిమిత్తం సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పరిష్కార స్వభావం కలిగిన భూ సమస్యలను జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కరించారు. పెనుబల్లి మండలం లంకపల్లికి చెందిన మనికాల గోపాలరావు లంకపల్లి రెవెన్యూ గ్రామంలో సర్వేనెం.321/ఈ లో ఎ.2.08 గుంటలకు సంబంధించి 0.18 గుంటల మిస్సింగ్ సర్వేనెంబరుకు సంబంధించి మ్యుటేయేషన్ సమస్యకు పరిష్కారం చూపారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంకు చెందిన కంచెర్ల పూలమ్మ తనకు సర్వేనెం.17ఏ1/3/1లో ఎ.1.0150 కుంటల భూమికి గాను పట్టాదారు పాసుపుస్తకములో తక్కువ నమోదు కావడం జరిగినదని అట్టి మిస్సింగ్‌కు సంబంధించిన 0.08 కుంటలు పాత రికార్డు ప్రకారం నమోదుకావాల్సి ఉన్నదని అట్టి మిస్సింగ్‌కు సంబంధించి సమస్యకు పరిష్కారం చూపారు. ఖమ్మం నగరం వికలాంగుల కాలనీకి చెందిన బుత్తల వినయ్ తాను వికలాంగుడనని, తన తల్లిదండ్రుల చాల పేదవారని అద్దె ఇంట్లో ఉంటు జీవనం కొనసాగుస్తున్నామని, తమకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కేటాయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం అదనపు కలెక్టర్‌కు సూచించారు. చెరువు మాదారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, వ్యాపరా పరిధినందు గల షహజాదా చెరువు నందు నూతనంగా ఏర్పడిన కమిటి జనరల్ బాడి సమావేశము నిర్వహించి సభ్యులకు రూ.100 చొప్పున ఇచ్చి సంతకాలు పెట్టించుకొని గుత్తేదారు చేపలు పట్టుకొనుటకు కమిటీ తీర్మాణం చేయటం జరిగినదని, అట్టి తీర్మాణంను నిలుపుదల చేసి కేవలం సంఘ సభ్యులు మాత్రమే చేపలు పట్టుటకు అనుమతించగలరని నేలకొండపల్లి మండలం మంగాపురం తండాకు చెందిన పాల్యా కోట్యా సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం మత్స్య శాఖ ఏడికి ఎండార్స్ చేసినారు.

సత్తుపల్లి మండలం తుం బూరు గ్రామంకు చెందిన యశోద శ్రీరామమూర్తి తన సోదరి జయలక్ష్మి మే,2023 మాసంలో మరణించడం జరిగినదని, వారికి ఎటువంటి సంతానము లేదని, వారి పేరున తుంబూరు రెవెన్యూ రికార్డు దఖలా వున్న స.నెం.400/ఉలో 0-16 కుంటలు, సర్వేనెం.402/ఇలో 001 కుంట, సర్వేనెం.406లో య..1-09 కుంటలు వెరశి య.1%26 కుంటల భూమి కలదని వారు వారి జీవితకాలంలో ఎవరిని దత్తత తీసుకోవడం జరగలేదని, కాని వంకదారు మధు, వ్యక్తి తన సోదరి భూమిని ఆక్రమించుకోవాలని వారసత్వ రీత్యాపట్టామార్పిడి చేయించుకోవాలని ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకోవడం జరిగినదని అట్టి అక్రమ వారసత్వ పట్టా మార్పిడిని నిలుపుదల చేసి తమకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తహాశీల్దారు సత్తుపల్లిని తగు చర్య నిమిత్తం ఆదేశించారు.చింతకాని మండలం, పాతర్లపాడు గ్రామ ఉప సర్పంచ్ తేలుకుంట్ల వెంకట శ్రీనివాసరావు తమ గ్రామమునకు ఆర్‌టి.సి బస్సు సౌకర్యం కల్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఆర్ ఆర్‌టిసిని ఆదేశించారు.అదనపు కలెక్టర్లు బి.సత్య ప్రసాద్, డి.మధుసూదన్‌నాయక్,శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, వివిధ శాఖల జిల్లా అధికారులు, "గ్రీవెన్స్ డే" లో పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక డంప్ సీజ్ చేసిన అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రం శివారులోని దుబ్బాతాండ గ్రామ సమీపంలో గల ఓపెట్రోల్ బంక్ ప్రక్కన నిల్వచేసిన ఇసుక డంపును పోలీసులు, రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు.గుర్తు తెలియని వ్యక్తులు సుమారు నాలుగైదు టిప్పర్ల ఇసుకను అక్రమంగా నిల్వ ఉంచిన విషయమై పోలీసులకు ఫిర్యాదులు రావడంతో ఇసుక డంపులను బోధన్ రురల్ సిఐ శ్రీనివాస రాజు,ఎడపల్లి పోలీసులు,రెవెన్యూ అధికారులు సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు.కాగా ఈ ఇసుకను ఆస్థలంలో ఎవరు నిల్వ చేశారనేది తెలియ రాలేదు.అక్రమ ఇసుక రవాణా, అక్రమంగా ఇసుకను డంప్ చేసి నిల్వచేయడం చేస్తే చర్యలు తప్పవని సిఐ శ్రీనివాస రాజు హెచ్చరించారు.

# స్టాఫ్ నర్స్ అధికారులు గా మండల యువకులు

టైమ్స్ ఆఫ్ వార్త సదాశివ నగర్ కామారెడ్డి





స్టాఫ్ నర్స్ పోస్టుల తుది ఫలితాలను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ ఆదివారం చేసాయి. విడుదల చేసిన జాబితాలో సదాశివనగర్ మండలం సజ్జా నాయక్ తండాకు చెందిన బానోత్ జ్యోతి రాం,రాథోడ్ మోహన్ ఎంపిక య్యారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన యువకులు నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపిక కావడంతో కుటుంబ సభ్యులు,మండల వాసులు,గ్రామ స్థులు అభినందించారు.

# మైనింగ్ సర్దార్ సమ్మిరెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జీడికే 2 ఇంక్లైన్ గనిలో ప్రమాదానికి గురై, సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, మృతి చెందిన మైనింగ్ సర్దార్ సమ్మిరెడ్డి కుటుంబానికి సింగరేణి యాజమాన్యం న్యాయం చేయాలని మైనింగ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ (ఎంటిఎస్ఏ) కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కారుకూరి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో సమ్మిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గని ప్రమాదంలో గాయపడిన మైనింగ్ సర్దార్ సమ్మిరెడ్డి మరణించడం బాధాకరమని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు. సమ్మిరెడ్డి కుటుంబానికి సింగరేణి యాజమాన్యం రెండు కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లిస్తూ, ఆయన కుటుంబంలో ఒకరికి సూటబుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై శనివారం చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి ఫోన్ ద్వారా తీసుకు వెళ్ళడం జరిగిందని, దానిపై ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. సమ్మిరెడ్డి మృతి పై సింగరేణిలో గెలిచిన ఏఐటీయూసీ, ఐఎన్టియుసి సంఘాలు స్పందించకపోవడం శోచనయమని, కార్మికుని కుటుంబానికి న్యాయం జరిగేలా గెలిచిన సంఘాలు ముందుకు రావాలని కోరారు.



# అబ్దుల్ నత్తర్ షా ఆలి దర్గా వద్ద ఊర్స్.

## అన్నదానం.ఖవాలి.



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ కేంద్రములో గల నత్తర్‌షా అలీ దర్గా వద్ద సోమ వారం ఊర్స్ జరిగింది. ముందుగా మైనార్టీ సోదరులు పూ జారితో కలిసి, ఆకు పచ్చని జెండాలు చేత పూని కొత్త షాటలో దేవుని ప్రాసాదం ఉంచి ఊరే గించారు. అనంతరం దరా ్గదగ్గర సంప్రదాయ ప్రకారం పూజలు గావించారు. అనంతరం భక్తులందరికి దేవుని ప్రసాదంగ అన్నదానం నిర్వ హించారు. రాత్రి తెల్లవారు వరకు ఖవ్వాలి యుంటుందని. దర్గా నిర్వకులు తెలిపారు. ఈ కార్య క్రమములో హిందువులు కూడా పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

# సమ్మిరెడ్డి మృతికి యాజమాన్యానిదే పూర్తి బాధ్యత



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జీడికే 2 ఇంక్లైన్ గనిలో జనవరి 22న జరిగిన ప్రమాదంలో గాయపడి, సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన మైనింగ్ సర్దార్ సమ్మిరెడ్డి మృతికి సింగరేణి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని ఎస్సీఎల్యూ (టిఎన్టియుసి) ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణిరామ్ సింగ్, ఉపాధ్యక్షుడు గద్దెల నారాయణ సోమవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రమాదంలో గాయపడిన మైనింగ్ సర్దార్ సమ్మిరెడ్డి మృతి చెందడం బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నారు. సమ్మిరెడ్డి మృతిని గని ప్రమాదంగా గుర్తించి, ఆయనకు కోటి రూపాయల నష్టపరిహారం చెల్లిస్తూ, ఆయన కుటుంబంలో ఒకరికి సూటబుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రమాదంపై సరైన విచారణ నిర్వహించి, బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు.

# టీఎన్జీఓ మండల యూనిట్ అధ్యక్షుడిగా ఏ సుమన్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (టిఎన్జిఓ) యూనియన్ మండల యూనిట్ నూతన అధ్యక్షునిగా ఏ సుమన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యూనియన్ జిల్లా శాఖ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎన్నికల అధికారి బి శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో మండల నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఏ సుమన్, ఉపాధ్యక్షుడిగా బిక్షపతి, కార్యదర్శిగా సిహెచ్ సతీష్, సంయుక్త కార్యదర్శి (మహిళ) గా జి విద్యాలత, కార్యనిర్వహక కార్యదర్శిగా ఏ కిషోర్, కోశాధికారిగా ఏ సురేష్, ప్రచార కార్యదర్శిగా ప్రసన్న కుమార్, ఈసి సభ్యులుగా వి విజయలక్ష్మీ, జి అమరేందర్ లు ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టిఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు గడియరం శ్రీహరి, జిల్లా కార్యదర్శి భూముల రాంమోహన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపు లు హాజరై, నూతన కమిటీ సభ్యులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎన్నికలను ఏకగ్రీవంగా, సజావుగా నిర్వహించిన ఎన్నికల అధికారి బి శ్రావణ్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జిఓ సభ ప్రభు, మోసిన్, సునీత, తిరుపతి, బి బీరయ్య, పద్మజా, కేజియా, ఎన్ రాజేష్, కే ప్రశాంత్, ఎం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్, సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి రాహుల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి రాములుతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన జాడి రాజమల్లు తన తండ్రి నుండి వారసత్వంగా తనకు సంక్రమించిన భూమికి సంబంధించిన హద్దులు, మ్యాప్, నకలు ప్రతుల కోసం సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేయడం జరిగిందని, మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణంలోని ఇందిరా నగర్ కు చెందిన మడిపెల్లి పద్మ తాను 1994లో మందమర్రి శివారులో భూమిని కొనుగోలు చేసి నాటి నుండి సాగు చేసుకుంటున్నామని, ధరణిలో వేరే వారి పేర్లు రావడంతో పాటు ఈ భూమిని విక్రయించినట్లుగా రికార్డులలో పొందుపరిచారని, ఈ విషయమై విచారించి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ పట్టణంలోని నాగార్జున కాలనీకి చెందిన సిహెచ్ శ్రీలత తాను పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశానని, కొడుకుతో కలిసి ఒంటరిగా జీవిస్తున్నానని, ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన పోచంపల్లి కొమురయ్య హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం గ్రామ శివారులో తనకు కలిగిన పట్టా భూమికి సంబంధించి పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం ఊరు రామకృష్ణాపూర్ కు చెందిన మెంగని శ్రీనివాస్ తనకు మందమర్రి శివారులో ఉన్న పట్టా భూమిని కొందరు అక్రమంగా అక్రమించుకుని పట్టా పుస్తకం పొందారని, వివరాలను తొలగించి తన పేరిట పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం గద్దె రాగడి ప్రాంతానికి చెందిన కునారపు ప్రకాష్ తన తండ్రి పేరిట కేతనపల్లి శివారులో ఉన్న భూమిని తన పేరిట నమోదు చేసి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నేపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దుర్గం దసురయ్య, దుర్గం రాజ్ కుమార్ తమ తాతల నుండి వారసత్వంగా వస్తున్న పట్టా భూమికి సంబంధించి రికార్డులలో వేరే వారి పేర్లు వస్తున్నాయని, సవరించి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నేపల్లి మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీకి చెందిన దుర్గం దసురయ్య ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పెన్షన్లు తమ గ్రామంలో అనర్హులకు అందుతున్నాయని, ఈ విషయంపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హైదరాబాద్ పట్టణానికి చెందిన చుంచు శ్రీనంద తనకు దండేపల్లి మండలం కన్నేపల్లి గ్రామ శివారులో తాతల నుండి వారసత్వంగా వస్తున్న విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం తీగల్ పహాడ్ గ్రామానికి చెందిన పుప్పాల నారాయణ తాను 1985 లో రిజిస్ట్రేషన్ ద్వారా భూమిని పొందానని,ఎన్కంబరెన్స్ సర్టిఫికెట్ లో సర్వేనెంబర్ తప్పుగా చూపుతుందని,సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజావాణిలో ప్రతిదరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-




మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ లేకపోవడంతో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రజల సౌకర్యార్థం మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ బత్తుల సతీష్ బాబు, నాయకులు వేముల శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో మండల ఎంపిడిఓ పి శశికళ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలం, పట్టణంలో అగ్ని ప్రమాదం సంబంధించినప్పుడు ఫైర్ స్టేషన్ అందుబాటులో లేకపోవడంతో తీవ్రంగా ఆస్తి నష్టం సంభవిస్తుందని తెలిపారు. మండలంలో అగ్ని ప్రమాదం సంభవిస్తే సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న మంచిర్యాల, బెల్లంపల్లి పట్టణాల లోని ఫైర్ స్టేషన్లపై ఆధార పడాల్సి వస్తుందని, అక్కడ నుండి ఫైర్ ఇంజన్ లు వచ్చేలోపు పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరుగుతుందన్నారు.

ఇటీవల పట్టణ మార్కెట్ ప్రాంతంలో సెలూన్ షాప్ లో అగ్ని ప్రమాదం జరిగితే స్థానికులు స్పందించి మంటలను అదుపులోకి తీసుకు వచ్చారని, ఆ తర్వాతనే ఫైర్ ఇంజన్ వచ్చిందన్నారు. మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఉండి ఉంటే సరైన సమయానికి ఫైర్ ఇంజన్ చేరుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇప్పటికైనా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు పెద్ద ఎత్తున ఆస్తి నష్టం, ప్రాణ నష్టం ఉండేందుకు మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
30-01-2024



## జర్నలిస్టులు సామాజిక దృక్పథంతో పనిచేయాలి...!

**మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్ట్రార్ హరికోట్ల రవి**

**-టిడబ్ల్యూజేఫ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

జర్నలిస్టులు సామాజిక దృక్పథంతో సమాజాభివృద్ధి కోసం పని చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్టర్ హరికోట్ల రవి అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఐడిఓసిలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ (టిడబ్ల్యుజేఏ) 2024 నూతన సంవత్సర క్యాలెండర్ వేరువేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు సామాజిక దృక్పథంతో పాటు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. మహబూబాబాద్ లాంటి గిరిజన ప్రాంతంలో దాగి ఉన్న ప్రజా సమస్యల మూలాలను వెలికి తీయాలని,ప్రజా అవసరాలను పరిగణంలోకి తీసుకొని ప్రజలకు ఉపయోగపడే వార్త కథనాలను అందించాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు ప్రభుత్వం దృష్టికి ఎప్పటికప్పుడు వచ్చేలా వార్తలు సేకరించాలన్నారు. మహబూబాబాద్ డిపిఆర్ఓ శ్రీనివాస్, టీయూడబ్ల్యూ (జేఐజేయు) జిల్లా అధ్యక్షులు చింతనూరు శ్రీనివాస్,టిడబ్ల్యూ జేఏ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు తేజవత్ రవి నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ శ్రీనివాస్ నాయక్, జి.రాంప్రసాద్, లీగల్ ఇన్చార్జి భూక్యా మోహన్ నాయక్, జిల్లా కమిటీ సభ్యుడు ఆంగోత్ చందులాల్ నాయక్, పట్టణ అధ్యక్షులు తేజావత్ శ్రీను, పద్మ మహేష్, చింతకుంట్ల ఏకాంబరం, తదితరులు పాల్గొన్నారు.

## హాకీ క్రీడాకారులకు ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కోలిండియా ఇంటర్ కంపెనీ హాకీ టోర్నమెంట్ సింగరేణి సంస్థ గోల్డ్ మెడల్ సాధించగా, ఈ జట్టులో సభ్యులైన ఏరియా లోని కేకే 5గని సీనియర్ మైనింగ్ సర్దార్ ఎస్ శివ కృష్ణ, అదే గనికి చెందిన బదిలీ వర్కర్ ఎస్ కిరణ్ లను సోమవారం ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా జిఎం ఏ మనోహర్ శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం మనోహర్ మాట్లాడుతూ, కోలిండియా ఇంటర్ కంపెనీ హాకీ టోర్నమెంట్ జనవరి 18 నుండి జనవరి 21 వరకు భూపాలపల్లి లో నిర్వహించగా, ఈ టోర్నమెంట్లు సింగరేణి సంస్థ గోల్డ్ మెడల్ గెలుపొందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్, ఏఐటీయూసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి రమేష్, ఆర్కే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి గోవిందరావు, క్రీడల గౌరవ అధ్యక్షుడు ఎం కార్తీక్, సింగరేణి అధికారుల సంఘం ఏరియా కోశాధికారి సంధ్యారాణి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన బొమ్మల కొలువు



టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియా లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షురాలు ఏ సవిత మనోహర్ అధ్యక్షతన పట్టణంలోని ఇల్లందు క్లబ్ లో సోమవారం నిర్వహించిన బొమ్మల కొలువు కార్యక్రమం వీక్షకులను విశేషంగా అలరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి సిఎండి ఎన్ బలరాం సతీమణి శారద బలరాం,ఆపరేషన్స్,ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ ఎన్వికే శ్రీనివాస్ సతీమణి కళ్యాణిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన నృత్యాలు, నాటికలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల,ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా జిఎం సతీమణి రాధా కుమారి సంజీవరెడ్డి, ఎస్టిపిపి జిఎం సతీమణి భవాని బసివి రెడ్డి, క్లబ్ కార్యదర్శి కావ్య,జాయింట్ కార్యదర్శి శ్రీవాణి, కోశాధికారి కవిత,ఆటల కార్యదర్శి ఊర్మిళ,సభ్యులు సుప్రియ,సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## మర్కల్ గ్రామానికి కోటి రూపాయల నిధుల మంజూరు

**-ఎమ్మెల్యే కు అభినందనలు తెలిపిన గ్రామస్తులు**



టైమ్స్ ఆఫ్ వార్త సదాశివ నగర్ కామారెడ్డి

సదాశివ నగర్ మండలంలోని మర్కల్ గ్రామానికి ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్ రావు కోటి రూపాయల నిధులను మంజూరు చేసి సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించినట్లు కామారెడ్డి జిల్లా సేవాదళ్ అద్యక్షులు బొంబోతుల లింగాగౌడ్ తెలిపారు. మర్కల్ గ్రామానికి కోటి రూపాయలు మంజూరు చేయడం జిల్లా సేవాదళ్ అద్యక్షులు బొంబోతుల లింగాగౌడ్, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభినందనలు తెలిపారు.

## హాయత్ నగర్ 1 డిపో బస్సులో

# మహిళా హల్ చల్..

**మద్యం మత్తులో బస్ కండక్టర్ పై నానా బూతులు తిడుతూ దాడికి పాల్పడ్డ మహిళ.**

**సంయమనం పాటించిన హయత్ నగర్ డిపో బస్ కండక్టర్**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:





బస్సు కండక్టర్ ను కాలుతో తన్నుతున్న దృశ్యం

హయత్ నగర్ బస్ డిపో 1 కు చెందిన కండక్టర్ పై ఒక మహిళ మద్యం మత్తులో నానా బూతులు తిడుతూ దుర్భాషలాడుతూ దాడికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హయత్ నగర్ 1 డిపోకు చెందిన హయత్ నగర్ నుండి అఫ్జల్ గంజ్ రూట్ లో నడిచే 72 బస్ సర్వీస్ లో ఒక మహిళ మద్యం సేవించి బస్సులోకి ఎక్కింది. ఈ క్రమంలో చిల్లర విషయంలో విధులు నిర్వర్తిస్తున్న సదరు బస్ కండక్టర్ తో రాయలేని మాటల్లో బస్ కండక్టర్ ను నానా బూతులు తిడుతూ దుర్భాషలాడుతూ చేత్తో కొడుతూ కాలుతో తన్నడం జరిగింది. బస్సులో ఉన్న తోటి ప్రయాణికులు ఎంత వారించినా సదరు మహిళ పట్టించుకోకుండా కండక్టర్ పై దాడికి పాల్పడింది. అయినా ఒక మహిళ అనే గౌరవంతో సదరు కండక్టర్ సంయమనం పాటించడం హయత్ నగర్ బస్ డిపో ఆర్టీసీ ఉద్యోగుల క్రమశిక్షణకు అద్దం పడుతుంది. ఈ సంఘటన సుమారు రెండు మూడు రోజుల క్రితం జరిగినట్లుగా తెలుస్తుంది. ఈ విషయం హయత్ నగర్ వన్ డిపో మేనేజర్ జలగం విజయ్ దృష్టికి టైమ్స్ ఆఫ్ వార్త ఎల్బీనగర్ ప్రతినిధి దార్ల. శ్రీనివాస్ తీసుకువెళ్లగా ఆయన ధ్రువీకరించారు. జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని ఆర్టీసీ ఉద్యోగిపై దాడి జరగడం బాధాకరమన్నారు. మహాలక్ష్మి స్కీం కింద బస్సు ఎక్కిన మహిళల వద్ద వారికి సంబంధించిన ఆధార్ కార్డు ధ్రువీకరణ పత్రాన్ని మహిళలు చూపించవలసి ఉంటుందని ఇలాంటి సమయంలో కొందరు ఆర్టీసీ ఉద్యోగులపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తామని హయత్ నగర్ వన్ డిపో మేనేజర్ జలగం విజయ్ తెలిపారు.

## భూకబ్జాదారులకు కొమ్ముకాస్తున్న

# అధికారులపై చర్యలు తీసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

కంచె చేను మేస్తే కాపు ఏమి చేయను అనే చందంగా ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన అధికారులే కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతుంటే కబ్జాదారులతో కుమ్మక్కై ప్రభుత్వ అధికార దుర్వినియోగానికి పాల్పడమే కాకుండా కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములు కాపాడడంలో పూర్తిగా విఫలమవుతున్నారని, అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను రక్షించే, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ బీఎస్పీ పార్టీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు గ్యార మల్లేష్ రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం గౌరెల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 195, 182, 206 , 238 ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని వందల పిర్యాదులు ఇచ్చినా తూతూ మంత్రంగా రెండు రోజులు పనులు నిలిపివేసి మళ్ళీ పనులు కొనసాగిస్తూ అక్రమ నిర్మాణాలకు వంత పాడుతున్నారన్నారు. సర్వే నం బర్ 195 లో బిఆర్ఎస్ నాయకులు సహకార బ్యాంక్ చైర్మన్ లెక్కల విఠల్ రెడ్డి దాదాపు 6 ఎకరాల ప్రభుత్వ భూమినీ కబ్జా చేసి అక్రమ షెడ్డు నిర్మాణాలు చేపట్టారనీ,ఇది ప్రభుత్వ భూమి అని గత మండల తాసిల్దార్ ల్యాండ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ లు వచ్చి పి ఓ టి కింద కేసు నమోదు చేసి గేటుకు సీజ్ వేశారన్నారు. అప్పట్లో రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ కి ఇస్తున్నట్టు ప్రకటించడం జరిగిందనీ అదేవిధంగా ఇందిరమ్మ పథకం ద్వారా 51 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు కూడా ఆర్డర్ కాపీ ఇవ్వడం జరిగిందన్నారు. సర్వే నంబర్ 206 లో జెడ్పి రోడ్డు కి ఒక ఎకరం భూమి కబ్జా చేసుకున్న బిఆర్ఎస్ నాయకులు కో ఆప్షన్ సభ్యులు అక్బర్ ఆలీఖాన్ పై కేసు నమోదు చేసి ప్రభుత్వ భూమినీ స్వాధీనం చేసుకోవాలన్నారు.

సర్వే నం బర్ 206 లో ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమంగా ఇంటి నెంబర్ లు సృష్టించి 59 జీవోలో దరఖాస్తు చేసుకుని కోట్ల రూపాయలు కొల్లగొట్టాలని చూస్తున్న వారిపై చర్యలు తీసుకోనీ ఆ ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ సూచిక సైన్ బోర్డును ఏర్పాటు చెయ్యాలని, సర్వే నంబర్ 238 లో వెంచర్ రోడ్డు కోసం అనాధ ఆశ్రమాల పేరుతో దాదాపు 2 ఎకరాల ప్రభుత్వ భూమినీ కబ్జా చేసిన వారిపై చర్యలతో పాటు ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని సైన్ బోర్డును ఏర్పాటు చేయాలనీ, పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 244/ 104 105 లో మరియు బాట సింగారం సర్వే నంబర్ 10 లో మరియు మజీద్ పూర్ గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులు సహకార బ్యాంక్ చైర్మన్ లెక్కల విఠల్ రెడ్డి, ఒక గ్రామ సర్పంచ్ మరియు కొందరు పత్రికా విలేకరులు కలిసి కబ్జాచేసి 59 జీవో లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను రద్దు చేసి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని సైన్ బోర్డును ఏర్పాటు చేయాలనీ అడిషనల్ కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కార్యదర్శి యంజాల ప్రహ్లాద్, అబ్దుల్లాపూర్ మెట్ మండల అధ్యక్షులు చిత్రం కృష్ణ, చేంచల దన్ రాజ్, చెంచల చిరంజీవి, యంజాల రాంబాబు పాల్గోన్నారు.

## తెలంగాణ రాజకీయ జేఏసి చైర్మన్, ఏమ్మెల్సీ కోదండరాంకు ఘన సన్మానం

టైమ్స్ఆఫ్ వార్త-బ్యూరో ప్రతినిధి:



తెలంగాణ రాజకీయ జేఏసి చైర్మన్, ప్రొపెసర్ కోదండరాం ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్బంగా ఆయనను సోమవారం భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సేవా సమితి అధ్యక్షులు పిడిశెట్టి రాజు సిద్దిపేట జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక ఉద్యమాలు చేసిన కోదండరాంకీ ఎమ్మెల్సీగా పదవి రావడం యావత్ తెలంగాణ ఉద్యమకారుల పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నామని, ప్రభుత్వం ఏదైనా ఏ రాజకీయ పార్టీ (భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీ ) అధికారంలోకీ వచ్చిన ఉద్యమాకారులకు గౌరవం ఇచ్చి సముచిత స్థానం కల్పించవలసిన బాధ్యత ఎన్నికైన ప్రజాప్రతినిధుల కర్తవ్యంగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ కాంగ్రెస్ అధ్యక్షులు వోడితల ప్రణవ్ బాబు, తెలంగాణ రాష్ట్ర జాక్ కన్వీనర్ మంద మల్లేశం, ఉస్మానియా విశ్వవిధ్యాలయం తెలుగు పరిశోధకులు వేల్పుల శంకర్ తదితరులు

## దర్శకుడు కొరటాల శివకు చుక్కెదురు

**న్యూఢిల్లీ:** మహేశ్ బాబు హీరోగా నటించిన శ్రీమంతుడు సినిమాకు సంబంధించి కాపీ రైట్ యాక్ట్ కింద డైరెక్టర్ కొరటాల శివకు.. సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. నాంపల్లి సెషన్స్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం కచ్చితంగా క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సిందే అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇలాంటి వ్యవహారాలపై విచారణను ఎదుర్కోవాలి అయితే..ఈ వ్యవహారంతో నిర్మాతకు సంబంధం లేదని సుప్రీంకోర్టు తెలిపింది.

## సొసైటీ భవన నిర్మాణానికి భూమి పూజ..

**కాంగ్రెస్ రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది...**

**సొసైటీ నిధులతో గోదాం భవన నిర్మాణం తలపెట్టడం అభినందనీయం...**



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణ శివారు ఆచన్ పల్లి కాలనీలో బోధన్ పాక్స్ ఆధ్వర్యంలో నిర్మించనున్న నూతన సొసైటీ గోదాం భవనానికి సోమవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. సొసైటీ నిధులతో నూతన సొసైటీ గోదాం భవన నిర్మాణం తలపెట్టడం అభినందనీయమని సొసైటీ చైర్మన్ ఉద్మీర్ లక్ష్మణ్ ను కొనియాడారు. 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మించేందుకు 30 లక్షల రూపాయల నిధులు కేటాయించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజాగౌడ్, తహసీల్దార్ గంగాధర్, డీసీసీ డెలిగేట్ గంగాశంకర్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా, మున్సిపల్ కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, తాళ్ళలత ఇంద్రకరణ్,సొసైటీ కార్యదర్శి ఉమాకాంత్,హరికాంత్ చారి,ధాము,ప్రమోద్ ఉన్నారు.

## నిజాయితీకి నిలువుటి అద్దం అయిన అన్నారం

**సర్పంచిని ఘనంగాసన్మానించిన పాలకవర్గం**



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ మిట్టగడుపుల అనోక్ ను గ్రామపంచాయతీలోని వార్డు సభ్యులు పంచాయతీ సెక్రెటరీ వారి సిబ్బంది సర్పంచుల పదవీకాలం ముగిస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీలో గెలిచి గతఅధికార పార్టీకి అమ్ముడుపోకుండా ఎన్నో ఉడిదొడుకులు ఎదుర్కొని అవిశ్వాస తీర్మానానికి గురై అవిశ్వాస తీర్మానంలో గెలిచి మొక్కవోని ఆత్మవిశ్వాసంతో వారు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. గ్రామపంచాయతీ ఉపసర్పంచ్. పంచాయతీ సెక్రెటరీ సర్పంచిని ఘనంగా సన్మానించారు. గ్రామానికి అన్ని రంగాలలో అభివృద్ధి చేయుటకు అందరూ ఐకమత్యంతో కృషి చేసి గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకున్నారని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పంచాయతీ సెక్రెటరీ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

TIMES OF VARTHA (30-01-24)fffFB_times of varha main (13-2).qxd 1/30/2024 6:54 AM Page 8



## పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు సైనికులుగా పనిచేయండి

**బీ.ఎస్.పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఈశ్వర్, న్యాయవాది పుప్పాల లింబాద్రి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, న్యాయవాది పుప్పాల లింబాద్రి పిలుపునిచ్చారు. బహుజన్ సమాజ్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ సన్నాక సమావేశం జక్రాన్ పల్లి మండలం అర్గుల్ గ్రామంలో పార్లమెంటరీ కన్వీనర్ గైని గంగాధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు ఈశ్వర్, న్యాయవాది పుప్పాల లింబాద్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో ఏడు నియోజకవర్గాలలో నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీలు వేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసి ప్రజలకు తెలియచెప్పాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ల ధరలు పెంచి సామాన్య ప్రజలపై అధిక భారం మోపిందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి సంవత్సరం నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి మోసం చేసినాడని, ప్రభుత్వ రంగ సంస్థలు అన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పినారని వారు ఆరోపించారు. ప్రతి పౌరుని అకౌంట్లో 15 లక్షల రూపాయలు జమ చేస్తానని చెప్పి ఇప్పటిదాకా జమ చేయలేదని విమర్శించారు. ఈ సమావేశంలో నిజామాబాద్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పాండు శంకర్, జిల్లా మహిళా కన్వీనర్ అరుణ జ్యోతి, నాయకులు రాజ్ కుమార్ బొల్లారం, రాజన్న, సుధాకర్, భీమన్న, శ్రీధర్, మల్లేష్ యాదవ్, జఫర్, కిషోర్, రాంజీ, ప్రవీణ్, రామకృష్ణ, శంకర్, నవీన్, సురేష్, ప్రభాకర్, బాల్రాజు, విక్రమ్ రాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## వికలాంగునికి ఇల్లు కట్టించిన మాజీ ఎమ్మెల్యే గోవర్ధన్



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తన సొంత డబ్బులు 10 లక్షల రూపాయలతో పాత రాజంపేట గ్రామంలో నిరుపేద వికలాంగుడైన షేక్ ఖాదర్ కు కొత్త ఇల్లు కట్టించారు. ఆ ఇల్లును గంప గోవర్ధన్ చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 6 వ వార్డు కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్, షేక్ ఖాదర్ చెల్లె గండుబి, మేనకోడలు అఫ్రిన్ బేగం మాట్లాడుతూ పాత రాజంపేట గ్రామంలోని రైల్వే గేట్ దగ్గర రోడ్డు పక్కన పూరి గుడిసె ఉండేదని, ఆ గుడిసెలో వర్షం పడినప్పుడల్లా వాటర్ ఆగుతుండదని, దాన్ని చూసిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ బాధ కలిగి తన సొంత డబ్బులు 10 లక్షలు రూపాయలతో ఇల్లు నిర్మించి, నూతన గృహప్రవేశం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కు ప్రత్యేక వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు ముజీబొద్దీన్, ఎంపిపి పిప్పిరి ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పిప్పిరి వెంకట్, ఉపాధ్యక్షులు కుంభాల రవి, కౌన్సిలర్స్ హఫీజ్, సలీం, లడ్డు, నాయకులు గోపి గౌడ్, గైని శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ రామ గౌడ్, సర్పంచులు జ్ఞానేశ్వర్, రవితేజ గౌడ్, రవి, ఎంపీటీసీలు పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన సదస్సు

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



సాధన సంస్థ, ఎ హెచ్ టి యు ల ఆధ్వర్యంలో బాన్సువాడ మండల కొత్తబాది కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులో సాధన సంస్థ కోఆర్డినేటర్ కొప్పుల రవి మాట్లాడుతూ కైలాష్ సత్యర్థి చైల్డ్రెన్స్ ఫౌండేషన్ సహాయంతో చేపడుతున్న ఆక్సిస్ టు జస్టిస్ ఫర్ అల్ ప్రోగ్రాంలో భాగంగా సాధన సంస్థ వారు బాల్య వివాహాలు లేని భారతదేశాన్ని నిర్మించాలన్నారు. మన దేశాన్ని బాల్యవివహాలు లేని భారతదేశంగా నిర్మిచడం కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని, బాల్య వివాహాలు జరుగుతున్నట్టు తెలిస్తే సాధన సంస్థ వారిని సంప్రదించాలని, పిల్లలపై లైంగిక వేధింపులు, పిల్లల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, పిల్లల వెట్టిచాకిరి, తప్పి పోయిన పిల్లలు ఎక్కడైనా కనపడినట్లైతే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 తో పాటు, బచ్పన్ బచావో ఆందోలన్ హెల్ప్ లైన్ 18001027222 నెంబర్ ని లేదా సాధన సంస్థని ప్రతినిధులని సంప్రదించాలని, ప్రతి ఒక్కరు మీ లక్ష్యాన్ని పెట్టుకొని చదవాలని, అలా చదివినట్లైతే మీరు మీ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని వివరించారు. అనంతరం ఏ హెచ్ టి యు కానిస్టేబుల్ రాజేందర్ మాట్లాడుతూ మీకు అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్, మెసేజ్ లు కానీ వచ్చినట్లైతే ఆ మెస్సేజ్, వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఈ సమాజంలో ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్న ందున వాటి పట్ల జాగ్రత్త వహించాలని అలాగే మీకు ఎటువంటి సమస్యలు ఎదురైన 100 కి గాని లేదా మా సైబర్ క్రైమ్ 1930 కి గాని, మీకు ఎదురైన సమస్యని తెలపాలన్నారు. ఆడపిల్లలపై ఎటువంటి వేదింపులు జరిగిన, అడపిల్లలతో అసభ్యంగా ఎవరైనా ప్రవర్తించిన, అలాగే అడపిల్లలకి ఎటువంటి సమస్యలు ఉన్నా వెంటనే షి టీం నెంబర్ ని సంప్రదించాలని షి టీం నెంబర్ ఆడపిల్లలు అందరూ గుర్తుంచుకోవాలని పిల్లలకి తెలియజేసారు. పిల్లల అక్రమ రవాణా జరిగినట్లు తెలిసిన లేదా చూసిన మీకు అనుమానం వచ్చిన వెంటనే అంటి హ్యూమన్ ట్రాఫికింగ్ వారికి తెలియజేయాలన్నారు. అలాగే పాఠశాల స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి మాట్లాడుతూ సాధన సంస్థ , ఏ హెచ్ టి యు వారు ఇలాంటి కార్యక్రమాలు చెయ్యడం నిజంగా అభినంద నియమని పేర్కొన్నారు. అనంతరం బాల్యవివహాల నిర్మూలన కోసం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, ఏ హెచ్ టి యు కానిస్టేబుల్ రాజేందర్, సాధన సంస్థ కో ఆర్డినేటర్ కొప్పుల రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వామ్మో.! దుమ్మెత్తి పోస్తున్న రహదారి!?

**నత్తనడకన శనిగరం కోహెడ రోడ్డు పనులు..**

**పట్టించుకోని అధికారులు,ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, ప్రజలు**

**పనులు పూర్తి చేయాలని గ్రామస్తుల వేడుకోలు..**

**నిత్యం గంటకు ఒకసారి రహదారి పై ఏర్పాటు చేసిన కాంక్రీట్ పై వాటర్ ను పట్టించాలి..?**

**లేదంటే పనులను ఆపుదల చేస్తాం గ్రామస్తులు..!**

టైమ్స్ ఆఫ్ వార్త - సిద్దిపేట జిల్లా ప్రతినిధి





చక్కని రహదారులు కావాలని అందరికీ ఇష్టమే.. రహదారులు ప్రగతికి మార్గమే కానీ అదే మార్గంలో అదేం పాపంమే తెలియదు గానీ. శనిగరం గ్రామం నుండి కోహెడ మండల కేంద్రంకు వెళ్లే రహదారి ప్రయాణికులపై గ్రామస్తులపై దుమ్మెత్తిపోస్తుంది. సిఐఆర్ఎఫ్, నిధుల నుండి 18.కోట్ల నిధులతో జరుగుతున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులను తంగళ్లపల్లి గ్రామం ప్రాంతంలో ఆదివారం రోజున పరిశీలించిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కైనా కాంట్రాక్టర్ మర్యాద ఇవ్వకపోవడం శోచనీయాంశమే.! శనిగరం కోహెడ మార్గానికి ఐదు దూరం ఉంటుంది. కానీ సంబంధిత కాంట్రాక్టర్ గుత్తేదారి2 కిలోమీటర్ల మేరకు కంకర పరిచి ఇందుర్తి సమీప ప్రాంతం నుండి టిప్పర్ల ద్వారా మట్టిని భారీ వాహనాల ప్రయాణంతో కంకర తేలి వాహనదారులు నిత్యం నరకం అనుభవిస్తున్నారు.

అధికారులు మాత్రం పట్టించుకోవటం లేదు. తంగళ్ళపల్లి గ్రామస్తులు చర వాణిలో సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చిన నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం విడ్డూరంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనిగరం నుంచి కోహెడ కు వెళ్లే రహదారి పనులు ప్రారంభమై నెలకు పైన గడుస్తున్నా.. అధికారులు, ప్రజాప్రతినిధుల అలసత్వంతో రోడ్డు పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. ఈ రోడ్డు మీదుగా నిత్యం వేలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. దాదాపు రెండు కిలోమీటర్ల మేర కంకర తేలి దుమ్మురేగుతుండటంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు ఆదేశాలిచ్చినా.. నెలల కొద్ది రోడ్డు పనులు నిలిచిపోవడంతో అధికారులపై ప్రజలు నిప్పులు చెరుగుతు సోమవారం రోజున రహదారికి సంబంధించిన వాహనాలను నిలిపివేస్తూ రోడ్డుపై గ్రామస్తులు బయటయించారు.. వాటర్ ట్యాంకర్ల ద్వారా నిత్యం గంటకు ఒకసారి వాటర్ ను పట్టించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు నిద్రమత్తును వీడి పనులను పూర్తి చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుని ఆత్మహత్య...

టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లికి చెందిన ఓయువకుడు మనస్తాపంతో సోమవారం సాయంత్రం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన కోల సాయి అలియాస్ రాజు (35) అనే యువకుడికి గత సంవత్సరం క్రితం బార్య మృతి చెందింది. దీంతో మనస్తాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయమై పోలీసులకి వివరణ అడగగా తమకేమి సమాచారం అందలేదని సమాధానమిచ్చారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా తేజ అన్నారు. సోమవారం మండల పరిధిలోని పసునూరులోని మోడల్ స్కూల్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు వార్షిక పరీక్షలకు ఉపయోగపడే ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్,క్రికెట్ కిట్టులను అందజేశారు. అదేవిధంగా పసునూరు, శాంతినగర్ గ్రామాలకు చెందిన యువకులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో రాణించి ఉత్తమ ప్రతిభను కనబరచాలని చల్ల తేజ అన్నారు. అనంతరం శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు నెంబర్ షేక్ కరీమ్ (80) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10000ల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ వలి, యూత్ ప్రధాన కార్యదర్శి షేక్ అక్బర్ బాషా,నూతనకల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ యాదవ్,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కుంట రమేష్, పసునూరు జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రాంబాబు, కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగెడు అధ్యక్షులు పోదిల హనుమంతు, షేక్ జాన్, మల్లెపాక ప్రవీణ్, హుస్సేన్ సైదులు,షేక్ ఖమల్ తదితరులు పాల్గొన్నారు.



## కుల గణనతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు



టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

కుల గణనతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని ఆది జాంబవంతుల కమిటీ అధ్యక్షుడు వాసాల శంకర్,ప్రధాన కార్యదర్శి బెదునూరు శంకర్,కొలుగూరి విజయకుమార్ లు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కుల గణన నిర్వహించేందుకు ప్రభుత్వం తీర్మానించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వాలు కుల గణను విస్మరించాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల లోపే ఇలాంటి నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని తెలిపారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే పలు రాష్ట్రాలలో కుల, జన గణన చేపట్టారని, దీనితో జనాభా ఆధారంగా సంక్షేమం తోపాటు రాజకీయంగా సైతం అన్ని వర్గాల ప్రజలు రాణించే అవకాశాలు ఉంటాయన్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞత సభ సైతం నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా స్వరాష్ట్ర సాధన కోసం జేఏసి చైర్మన్ గా అనేక పోరాటాలు చేసి,ఉద్యమ భావవ్యాప్తికి విశేషంగా కృషి చేసిన తెలంగాణ జన సమితి అధ్యక్షుడు,మాజీ ప్రొఫెసర్ కోదండరాం కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం శుభ పరిణామమని, ఇది ఉద్యమ నాయకుడికి దక్కిన గౌరవంగా పేర్కొన్నారు. గత ప్రభుత్వం కోదండరాం ను అణిచి వేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం పదవితో సత్కరించడం హర్షినియమని,తెలంగాణ ఉద్యమకారులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని .బిఆర్ఎస్ అగ్ర నాయకులు కోదండరాంకు పదవి ఇవ్వడాన్ని విమర్శించడం సరైనది కాదన్నారు. పదవీ కట్టబెట్టిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా సూర్యవంషీ ప్రలిత్ నియామకం...

**డిసిసి సెక్రెటరీగా నియమించిన పార్టీ అధిష్టానానికి, రేవంత్ రెడ్డి కి, ప్రత్యేక ధన్యవాదాలు... సూర్యవంషీ ప్రలిత్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా సూర్యవంషీ ప్రలిత్ నియమితులయ్యారు. సోమవారం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా నియామక పత్రంను చల్ల నరసింహారెడ్డి కార్యలయంలో మర్యాద పూర్వ కంగా కలిసి నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సూర్యవంశం ప్రలిత్ మాట్లా డుతూ తన మీద నమ్మకంతో డిసిసి సెక్రెటరీగా నియమించిన పార్టీ అధిష్టానానికి సోనియా గాంధీకి,రాహుల్ గాంధీ కి,రేవంత్ రెడ్డి కి,భట్టి విక్రమార్క కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు....

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 30-01-2024


# నూతన గ్రామ పంచాయతీల ప్రారంభోత్సవం

**భూలక్ష్మి భవానిమాత అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు..**



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలోని సంగం,బండారుపల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను సోమవారం ఆర్డీవో రాజాగౌడ్ తో కలిసి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు.ఎన్నికలలో ఇచ్చిన కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీ పథకాలలో రెండు పథకాలు అమలు చేశామని,మిగతావి త్వరలోనే అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సంగం గ్రామ సర్పంచ్ అంజవ్వ గంగారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ముత్తారెడ్డి లు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముందుగా భవానిపేట్ గ్రామంలోని భూలక్ష్మి భవానిమాత అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి,డీసీసీ డెలిగేట్ గంగాశంకర్,తాహసీల్దార్ గంగాధర్,ఎంపీడీవో పర్బన్న, డిసిసిబి డైరెక్టర్ గిరిధర్ గంగారెడ్డి,ఎంపీపీ బుద్దె సావిత్రి రాజేశ్వర్, జడ్పిటిసి గిరిధర్ లక్ష్మి, బండర్ పల్లి గ్రామ సర్పంచ్ రెడ్డి చంద్రకళ సాయిలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు,నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మందర్నా రవి, పాల్గొన్నారు.

# పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ 2023 నవంబర్ 1 నాటికి

**డిగ్రీ పూర్తి అయిన ప్రతి ఒక్కరూ ఓటు**

**నమోదు చేసుకోవాలి నాగం. సుధాకర్ రెడ్డి వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 29



తుంగతుర్తి నియోజకవర్గం నూతనకల్ మండల పరిధిలోని పలు గ్రామాల పట్ట బద్రులు అయిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి పత్రిక సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్సీ ఓటు వేసిన వారు కూడా నూతనంగా ప్రతి ఒక్క డిగ్రీ నిరుద్యోగులు 2023 నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తయిన విద్యార్థులంతా పట్టభద్రుల ఫారం 18 ద్వారా ఫిబ్రవరి 6వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మీ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఈ ఓటును వినియోగించు కోవడానికి ప్రతి మీ సేవ కేంద్రం లోను తాసిల్దార్ కార్యాలయాల లోనూ ఫామ్ 18 నింపి మీ సర్టిఫికెట్లను అధికారితో సంతకాలు చేయించి అప్లికేషన్లను ఆన్లైన్లో కానీ తాసిల్దార్ కార్యాలయంలో కానీ అప్పచెప్పినట్లయితే వారు పట్టభద్రులకు ఓటు హక్కును కల్పిస్తారని పలు గ్రామాల డిగ్రీ పూర్తయిన విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎన్ ఎస్ సి ఐ యువజన సంఘాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ పలు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు ఎన్ ఎస్ వి ఐ యువజన సంఘం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.


# కార్మికులకు ఆపదలో అండగా రవీసింగ్..

**కార్మికుడు నరేష్ కు రావలసిన నష్టపరిహారం ఇప్పించిన**

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్**

**రవీసింగ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేసిన నరేష్ కుటుంబం**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మేడ్చల్ దేవరయంజాల్ ఇండస్ట్రియల్ ఏరియా లో "యాక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీలో నరేష్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి పనిచేసేవారు, కంపెనీలో డ్యూటీ చేసి ఇంటికి వెళ్తున్న సమయంలో రోడ్డు మార్గాన యాక్సిడెంట్ కావడం జరిగింది... యాక్సిడెంట్ కావడంతో అక్కడక్కడ చిన్న స్థాయి దెబ్బలు తగిలాయి, యాక్సిడెంట్ కావడంతో నరేష్ డ్యూటీ మానేయడం జరిగింది... యాక్సిడెంట్ అయిన నరేష్ కి నష్టపరిహారం కంపెనీ యజమాన్యం ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన వారి ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి నరేష్ కు రావలసిన నష్టపరిహారం, 65000/- వేల రూపాయలను ఇప్పించడం జరిగింది... కార్మికుని కుటుంబం మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి.మనోజ్ కుమార్.అనిల్ కుమార్.సుదర్శన్.జగన్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కార్యక్రమానికి డైరెక్టర్ల డుమ్మా

**గుంటూరు:** మంత్రి అంబటి రాంబాబుకు గుంటూరు జిల్లా, మిర్చి యార్డ్‌లో జలక్ ఇచ్చారు. యార్డ్‌లో రైతులకు అల్పాహారం, భోజన శాల ప్రారంభ కార్యక్రమం మంత్రి అంబటి చేతుల మీదుగా జరిగింది. అయితే ఈ కార్యక్రమానికి యార్డ్ ఛైర్మన్ మినహా యార్డ్ డైరెక్టర్‌లు డుమ్మా కొట్టారు. యార్డ్ ఛైర్మన్ నిమ్మకాయల రాజ నారాయణ తీరుకు నిరసనగా వారు రాలేదు. యార్డ్ ఛైర్మన్ ఏకపక్ష వ్యవహార శైలికు నిరసనగా డైరెక్టర్‌లు డుమ్మా కొట్టారు. అలాగే మిర్చి యార్డ్ వైస్ ఛైర్మన్.. సహా డైరెక్టర్‌లు కూడా ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. మిర్చి యార్డ్‌లో ఛైర్మన్, డైరెక్టర్‌ల మధ్య వివాదం కొనసాగుతోంది.

# రిజర్వాయర్లలో తేలియాడే

# సోలార్ విద్యుత్ కేంద్రాలను ప్రభుత్వం రద్దు చేయాలి

**ఫలితంగా చేపల ఉత్పత్తి తగ్గుతుంది**

**మత్స్యశాఖ నాయకులు పల్లెబోయిన అశోక్, బుస్స మల్లేశం,**

**సొప్పరి సోమయ్య**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



వరంగల్ జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం కార్యాలయంలో సోమవారం కార్యవర్గ సమావేశంను జిల్లా మత్స్యశాఖ సహకార సంఘం చీఫ్ కోఆర్డినేటర్ చొప్పరి సోమయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి పల్లబోయిన అశోక్, ఉమ్మడి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు బుస్స మల్లేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....వరంగల్ జిల్లాలో ఉన్న మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల బలోపేతం కోసం కార్యక్రమాలను రూపొందించాలని తీర్మానాలు చేశారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వాయర్లలో తేలియాడే సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని జిల్లా కార్యవర్గం ఈ సమావేశంలో ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందన్నారు. ఈ నిర్ణయం వల్ల చేపలను పట్టుకోవడానికి వీలు లేకుండా ఉంటుందని, రిజర్వాయర్లలో చేపల ఉత్పత్తి తగ్గుతుందని, కావున ప్రభుత్వం దీనిపై తుదినిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ నరేష్ కుమార్ నాయుడు, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్లు పొన్నం మొగిలి, గుంటుక సోమయ్య, దామ సాంబయ్య, కంచాల కోటి, బోనాల భరత్ కుమార్, మారపాక నరసయ్య, చింతకాయల నరేందర్, అల్లాడి నరసయ్య, చెవ్వ కాశీనాధం తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని

# ప్రభుత్వ భూములు కాపాడే బాధ్యత మాది..

**ముఖ్య మంత్రి ద్రుష్టి కి తీసుకెళతాం కబ్జాల కు పాల్పడితే ఎవ్వరిని క్షమించం :**

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



హైదరనగర్ డివిజన్ ఆదిత్య నగర్,అడ్డగుట్ట కాలనీ అసోసియేషన్ సభ్యులతో కాలనీలో ఉన్న పార్కులు మౌళికవసతుల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆదిత్య నగర్ అడ్డగుట్ట కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని,ట్రాఫిక్ వల్ల ఎదురవుతున్న ఇబంధులను,కమ్యూనిటీ హాల్ నిర్మాణం,అంబీర్ చెరువు,ప్రభుత్వ భూములు,కాలనీలో ఉన్న పార్కు స్థలాలు కబ్జా కు గురైన విషయాలను కాలనీ అసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,ఇంచార్జ్ మంత్రివ.దుద్దిల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.. ప్రభుత్వ భూముల కబ్జాలకు పాల్పడితే పార్టీలకు అతీతంగా నాయకులు,కార్యకర్తలు, ఎవరైనా మా దృష్టికి తీసుకురావాలన్నారు. నేడు మనం చేసే పనులు రాబోయే తరాలకు మేలు జరిగేలా ఉండలని,నా దృష్టికి వచ్చే ప్రతి అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ప్రజలకు మంచి జరిగేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్ రెడ్డి,భారత్,భగవాన్ ,నాయుడు, ఎస్.వి.రావు, సాయి రాజు,వాసు,లక్ష్మణ్ రావు, వెంకటేష్, రంగనాధ్ రాజు, నాగేశ్వరరావు రావు,నల్ల సంజీవ రెడ్డి,వీరేందర్ గౌడ్, జివి రెడ్డి,రాజీ రెడ్డి,శ్రీకాంత్,ఫాయజ్, ప్రభాకర్, భీమ్ రావు, రాజు, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# రోడ్డు కష్టాలు తీరేదేన్నడో!



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి

ప్రభుత్వ అధికారులు చేయాల్సిన పని యువకులు చేస్తున్నారు. శంకర్‌పల్లి మండల పరిధిలోని పర్వేద గ్రామ శివారు మూలమలుపు దగ్గర తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. తరచూ ఈ రోడ్డుపై కంకర టిప్పర్‌లు తిరుగుతుండడంతో లారీలో నుండి కంకర రోడ్డుపై పడడంతో రెండు రోజులుగా ప్రమాదాలు జరుగుతు న్నాయి. అది చూసిన పర్వేద గ్రామ యువకుడు రవీందర్ చూడలేక సోమవారం చీపురుతో శుభపరిచాడు. ప్రభుత్వంకి ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా.. రోడ్డు బాగు చేయమని అడిగిన.. రోడ్ల భవనాల శాఖ ఆర్ అండ్ బి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవరు పట్టించుకోకపో వడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే స్పందించాలని, ప్రభుత్వ అధికారులను నాయకులను రవీందర్ కోరుతున్నాడు.

# బిసిలను అణగదొక్కుతూ దౌర్జన్యాలు

**మండిపడ్డ మాజీమంత్రి కొల్లు రవీంద్ర**

**అమరావతి :** వైసీపీ ప్రభుత్వం వల్ల ఏపీలో దౌర్జన్యాలు, అక్రమాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీ వర్గాలను అణగదొక్కి.. జగన్ నా బీసీలని కళ్లబొల్లి కబుర్లు చెబుతున్నారని మండిపడ్డారు. చెవిటిపల్లి దుర్గారావు అనే మత్స్యకారుడిని పోలీసులు పొట్టన పెట్టుకున్నారన్నారు. జై జగన్ అని చెప్పమంటే.. జై చంద్రబాబు అన్నందుకు తోట చంద్రయ్యను చంపారని అయ్యారు. వైసీపీలో చేరనందుకు పద్మను వివస్త్రను చేసి వేధించారని చెప్పారు. రాంసింగ్ అనే బీసీ.. హారన్ కొట్టాడని చితకబాదారన్నారు. తన అక్కను వేధించవద్దన్నందుకు అమర్నాథ్ గౌడ్‌ను పెట్రోల్ పోసి తగులబెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. విజయనగరం జిల్లాలో కృష్ణా మాస్టర్‌ని దారుణంగా చంపారన్నారు. అధికారులు వైసీపీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. నియంతృత్వ జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించే తొలి ఓటు బీసీలదే అవుతుందని కొల్లు రవీంద్ర అన్నారు.

# రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధిగా బాధ్యతలు స్వీకరించిన డా. మల్లు రవిని కలిసిన షేరి సతీష్ రెడ్డి

**తెలంగాణ రాష్టానికి మల్లు రవి నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధికి కృషి..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధిగా నియమితు లైన డా.మల్లు రవి కి కూకట్పల్లి నియోజకవ ర్గానికి చెందిన పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా కూకట్పల్లికి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు షేరి సతీష్ రెడ్డి శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్టానికి రాజ్యాంగ బద్దంగా రావలిసిన హక్కుల గురించి మల్లు రవి నేతృత్వంలో చర్చలు జరిపి రాష్ట్ర అభివృద్ధికి తనవంతు కృషి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరావు, అరవింద్ రెడ్డి, చున్ను పాషా,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలుగా నాగమణి

**టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:**



శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా గోపులారం గ్రామానికి చెందిన నాగమణి నియామకం అయ్యారు. సోమవారం రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ జ్యోతి భీమ్ భరత్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాగమణికి నియామక పత్రాన్ని అందజేశారు. వైస్ ప్రెసిడెంట్ గా సుశీల, జనరల్ సెక్రెటరీగా ప్రత్యూష రెడ్డి, రేణుక ను నియమించారు. మునిసిపల్ అధ్యక్షులుగా సింధుజ, వైస్ ప్రెసిడెంట్ గా అమృత, రాములమ్మ, అమృత, పుష్పమ్మ లను నియమించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ నా యొక్క పనిని గుర్తించి నన్ను మండల మహిళా అధ్యక్షురాలుగా నియమించినందుకు నా పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పనిచేస్తూ ప్రజా వ్యతిరేక విధానాల పైన మహిళా హక్కుల కోసం పనిచేస్తూ రాబోవు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం చేకూరే విధంగా కష్టపడి పని చేస్తానని అన్నారు. నా యొక్క నియామకానికి సహకరించిన నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. జ్యోతి బీమ్ భరత్ మాట్లాడుతూ రానున్న ఎంపీ ఎన్నికలలో పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు. పార్టీ కొరకు ప్రతి ఒక్కరు కష్టపడాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్ రెడ్డి, ఎజాస్, ప్రసాద్, నసిరుద్దీన్, శంకర్, మహబూబ్ హుస్సేన్, శశికాంత్, మల్లికార్జున్, ప్రశాంత్, శ్రీకాంత్, ఉన్నారు.

# ప్రజా సమస్యలపై కదిలిన బాలానగర్ కాంగ్రెస్ నాయకులు..

**ప్రతి కార్యకర్త డివిజన్ లోని ప్రతిబస్తి కాలనీలు అభివృద్దే**

**లక్ష్యంగా పనిచేయాలి : మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ సూచన మేరకు బాలానగర్ డివిజన్ ముఖ్యనాయకులు డివిజన్లలోని ప్రతి బస్తీ, కాలనీలు విస్తృతంగా పర్యటించి అక్కడ నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసు కున్నారు. సమస్యల వివరాలను ఇంచార్జ్ దృష్టికి తీసుకువెళ్లి తొందరగా పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళ జనరల్ సెక్రెటరీ కొండకింది పుష్ప రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి,ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్,మాజీ కౌన్సిలర్స్ సంజీవ, లక్ష్మయ్య, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఎస్సి డిపార్ట్మెంట్ వైస్ ఛైర్మన్ మధుమోహన్, మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్నకుమార్, డివిజ న్ జనరల్ సెక్రటరీలు మహేందర్,హేమంత్, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ గజానంద్ శేఖర్,ఎస్సి సెల్ కన్వీనర్ జిల్లా శివ,పుట్టపాక రాము,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి జెడ్పి చైర్మన్ సందీప్ రెడ్డి పట్ల

# అనుచితంగా వివరించడం బాధాకరం

**టిఆర్ఎస్ భువనగిరి**

**మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించే సభలలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాబినెట్ స్థాయి ర్యాంక్ కలిగిన భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ నేటి సందీప్ రెడ్డి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం,సభ నుండి పోలీసులచే ఏంటి మేడం సమంజసం కాదని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి వ్యాఖ్యానించారు. వాణి జిల్లా కేంద్రంలో లోని టిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సోమవారం ఆయన పాల్గొని మాట్లాడారు. అధికార పార్టీ నాయకులు ప్రతిపక్షాల పార్టీ నాయకులు ఒకరికొకరు గౌరవించుకోవాలని కోరారు. ఈ సమావేశాల్లో పాల్గొన్న టిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ. కేటీఆర్ వారి పార్టీ కార్యక్రమంలో భాగంగా విమర్శలు చేశారు.

తప్ప ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొని విమర్శలు చేయలేదని ఆయన గుర్తు చేశారు. టిఆర్ఎస్ పార్టీని వద్ద అడుగులలోతూ పాతిపెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించ లేదా అన్న విషయం మంత్రి కోమటిరెడ్డికి గుర్తులేదా అని తెలిపారు. ప్రతిపక్షాలు అధికార పార్టీ అనుసరిస్తున్న విధానాలపై ధర్నాలు ప్రదర్శనలు చేయడం రాజ్యాంగం హక్కు కాదని అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వేదిక మీది నుండే టిఆ ర్ఎస్ నాయకులను గెంటేయలేదని గుర్తు చేశారు. టిఆర్ఎస్కి చెందిన 90 శాతం మంది జడ్పీటీసీలు ఎంపీటీసీలు టిఆర్ఎస్ వారి అన్న విషయం గుర్తుంచుకోవాలని గుర్తు చేశారు రాజకీయ అభివృద్ధి దేశంతో మంత్రి వ్యవహరించరాదని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 50 రోజులలోనే సహనం కోల్పోయి వ్యవహరిస్తే ఎలా అని ప్రశ్నించారు. వైయస్సార్ పునీమా అంటూ మీరు రాజకీయంగా ఎదగలేదని ప్రశ్నించారు. భవిష్యత్తులో ఇటువంటి పరిణామాలు చోటు చేసుకుంటే జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన శ్రీ చైతన్య పాఠశాలల వైజ్ఞానిక సాంస్కృతి క్రీడా ప్రదర్శన



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న శక్తిని వెలికి తీసి ఉపయోగించినప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని శ్రీ చైతన్య పాఠశాలల దిల్సుఖ్నగర్ మరియు నారాయణ గూడ జోన్ల ఏజీఎం సతీష్ అన్నారు. హయత్ నగర్ లోని శ్రీ చైతన్య పాఠశాల బ్రాంచ్ లో ఈనెల 27,29 తేదీల్లో విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల పోటీల సందర్భంగా వారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. ప్రీ ప్రైమరీ మరియు ప్రైమరీ విద్యార్థులు పాల్గొన్నా ఈ పోటీలు అధ్యంతం ఆసక్తిగా సాగాయి, హైదరాబాద్ అన్ని జోన్ల నుండి వచ్చిన సుమారు 550 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రదర్శన నిర్వహించారు. ఉపన్యాసం పాటలు నృత్యం క్విజ్ ఏకపాత్రాభినయం వంటివే కాకుండా వైజ్ఞానిక సాంస్కృతిక క్రీడా రంగాలలో విద్యార్థులు చూపిన ప్రతిభతో పాటు పాత్రలకు తగిన విధంగా చిన్నారులు వేసిన వేషధారణ అందర్నీ విశేషంగా ఆకట్టుకుంది. రోజువారి తరగతుల బోధనతో సరిపెట్టకుండా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్య ప్రదర్శన ద్వారా వారిని మరింత ఉన్నతమైన స్థానంలో నిలబెట్టినందుకుగాను శ్రీ చైతన్య విద్యాసంస్థలు నిరంతరం విద్యార్థులను సంసిద్ధులుగా చేస్తున్నాయన్నారు. కార్యక్రమాల అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులను అన్ని రంగాల్లో నిష్ణాతులకు చేయడానికి తమ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటాయని, అవకాశాలను అందిపుచ్చుకునేందుకు విద్యార్థులు ముందుకు రావాలని ఏజీఎం సతీష్ పిలుపునిచ్చారు. అందుకు తోడ్పాటు అందిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.లు వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కోఆర్డినేటర్స్ రవి, జితేందర్, అన్నపూర్ణ, సరిత, ప్రీతి గారాలతో పాటు ఆయా పాఠశాలల ప్రిన్సిపల్ తమ విద్యార్థులతో పాటు హాజరయ్యారు. రెండు రోజులుగా కొనసాగిన ఈ కార్యక్రమంలో కాల్స బ్రాంచ్ ప్రిన్సిపాల్ కిరణ్మయి, వైస్ ప్రిన్సిపాల్ శ్వేత, డీన్ మోహన్, ఏవో శేఖర్, ఇంచార్జ ఉమాకాంత్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల బిఆర్ఎస్‌కు షాక్

**మెత్తగా జారిపోతున్న నేతలు**

**రాజన్న సిరిసిల్ల:** సిరిసిల్లలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్‌కు షాక్ తగిలింది. ముస్తాబాద్ మండలం జడ్పీటీసీ సభ్యుడు నర్సయ్య రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే పలువురు సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, కార్యకర్తలు రాజీనామాలు చేశారు. వీరంతా కాంగ్రెస్ పార్టీలో చేరడానికి రంగం సిద్ధమైంది. ఇటీవలేకేటీఆర్ సిరిసిల్లలో మీటింగ్ పెట్టారు. ఇంతలోనే నేతలు రాజీనామా విషయం బయటకు వచ్చింది. అయితే వారంతా రాజీనామా చేసే యోచనతోనే కేటీఆర్ సమావేశానికి సైతం గైర్హాజరైనట్టు సమాచారం. నేడో రేపో బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన నేతలంతా కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశమున్నట్టు తెలుస్తోంది.

## అందరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డు

(మొదటి పేజీ తరువాయి)..

బకాయి బిల్లులను వెంటనే విడుదల చేయాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వాస్పత్రులకు ఇక నుంచి ప్రతి నెలా ఆయా బిల్లులను విధిగా విడుదల చేయాలనీ, అదే విధంగా ప్రయివేటు ఆస్పత్రులకు ప్రతి మూడు నెలలకు ఒకసారి చెల్లించేలా ఒప్పందం చేసుకోవాలని సూచించారు. జూనియర్ డాక్టర్లు , ఆశా వర్కర్లు, స్టాఫ్ నర్సుల జీతాలు ప్రతి నెల క్రమం తప్పకుండా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 108,102 సేవల పనితీరును ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అరా తీశారు. వాటి ద్వారా మెరుగైన సేవలు అందించేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## విద్యుత్ పంపిణీ సంస్థల డైరెక్టర్లకు ఉద్వాసన

(మొదటి పేజీ తరువాయి)..

ఒక్క గంప గోపాల్ మాత్రమే రెండు సంవత్సరాల ఐదు నెలలుగా పదవిలో ఉన్నారనీ, ఇతన్ని గత సర్కార్ 23 జులై 2021లో డైరెక్టర్‌గా నియమించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా నియమించబడిన డైరెక్టర్లను తొలగిస్తూ జారీ చేసిన ఈ ఉత్తర్వు వెంటనే అమల్లోకి వస్తుందని ప్రభుత్వం పేర్కొంది. కొత్త డైరెక్టర్ల నియామక ప్రక్రియ పూర్తయ్యే వరకు ఇరు సంస్థలు వారి స్థానాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించింది. కొత్త వారి ఎంపిక కోసం ప్రభుత్వ నిబంధనలకు అనుగునంగా నోటిఫికేషన్ జారీ చేసి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

## తెలంగాణను అప్పులకుప్ప చేసిన బిఆర్ఎస్

**అభివృద్ధి పేరుతో అప్పల ఊబిలోకి నెట్టారు**

**ముషీరాబాద్ బూత్ సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి**



**హైదరాబాద్:** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క పరిశ్రమను ఏర్పాటు చేయలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. కానీ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేశారని అన్నారు. ఓ రకంగా చెప్పాలంటే రాష్ట్రాన్ని అడ్డంగా దోచుకున్నారని మండిపడ్డారు. సోమవారం నాడు బాగ్ లింగం పల్లిలోని వీఎస్టీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కాంగ్రెస్ ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బూత్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు వాజీ హుస్సేన్, కల్పన యాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.... విద్య, వైద్యాన్ని కాంగ్రెస్ అభివృద్ధి చేసిందని తెలిపారు.కాంగ్రెస్ ఆస్తులు, సంపద సృష్టిస్తే బీఆర్ఎస్ విధ్వంసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ కోసం ప్రతి కార్యకర్త కష్ట పడతారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం చరిత్రాత్మక నియోజకవర్గమని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ నగరం గర్వకారణమని చెప్పారు. తెలంగాణను అభివృద్ధి చెసింది ఆనాటి కాంగ్రెస్ నాయకులేనని అన్నారు. కృష్ణ , గోదావరి నుంచి కాంగ్రెస్ నీళ్లు తెచ్చిందని తెలిపారు.బీఆర్ఎస్ హైదరాబాద్‌కి చుక్క నీళ్లు తెలేదని విమర్శించారు. చదువుకోవడానికి కళాశాలలు పెట్టి ఫీజు రియంబర్స్‌మెంట్‌ను కాంగ్రెస్ ఇచ్చిందన్నారు.హైటెక్ సిటీ కంప్యూటర్ రంగాన్ని మొదట కాంగ్రెస్ తెచ్చిందని గుర్తుచేశారు. ఇక్కడ పరిశ్రమలు రావడానికి కారణం ఆనాటి కాంగ్రెస్ నాయకులేనని భట్టి విక్రమార్క తెలిపారు.

## కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని సరిగా తిప్పికొట్టలేదు

**వర్ధన్నపేట సమీక్షలో మాజీమంత్రి నిరంజన్ రెడ్డి**

**వరంగల్** ఇటీవల జరిగిన తెలంగాణఅసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడానికి గల కారణాలపై ఆ పార్టీ నేతలు విశ్లేషణలు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో నియోజకవర్గాల వారీగా కార్యకర్తలతో వరుస సమావేశాలు ఏర్పాటు చేస్తూ ఓటమికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు. తాజాగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బీఆర్ఎస్ ఓటమిపై కీలక కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ నాయకులు కసితో పని చేయడం వల్లే ఆ పార్టీ విజయం సాధించిందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వ్యూహం పని చేసిందన్నారు. సోమవారం నాడు వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నిరంజన్ రెడ్డి.. బీఆర్ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేసిందన్నారు. కాంగ్రెస్ చేసే విష ప్రచారాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు సరిగ్గా తిప్పికొట్టలేకపోయారని అభిప్రాయం వ్యక్తం చేశారు నిరంజన్ రెడ్డి. రానున్న పార్లమెంట్ ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సమాయత్తం కావాలని పార్టీ శ్రేణులకు నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. గత ఎంపీ ఎన్నికల్లో కరీంనగర్‌లో బీజేపీ, కాంగ్రెస్ కలిసి బీఆర్ఎస్ పార్టీని ఓడగొట్టాయని, ఇప్పుడు వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు నిరంజన్ రెడ్డి. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మెజార్టీ సీట్లను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. చాలా తక్కువ సమయంలోనే అనేక సంక్షేమ పథకాలను అందించిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు నిరంజన్ రెడ్డి. బీఆర్ఎస్ గొప్ప గొప్ప పనులు చేసినా.. ప్రజలు సంతృప్తి చెందలేదన్నారు. ఉద్యోగాల విషయంలోనూ బీఆర్ఎస్‌ను బద్నాం చేశారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ప్రేమను బీఆర్ఎస్ పొందలేదన్నారు. అలాగే.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగాలు రాలేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేసిందన్నారు నిరంజన్ రెడ్డి.



## చల్లమల్ల కృష్ణారెడ్డిని

# కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవాలి

**కాంగ్రెస్ సీనియర్ నేత గూడూరు జనార్దన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటినుండి మునుగోడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు చేదోడు వాదోడుగా ఉంటూ, టిఆర్ఎస్ నాయకులు చేస్తున్నటువంటి మోసాలను ఎప్పటికప్పుడు ఎండగాడితో ఉద్యమాలు నిర్వహించారని జనార్దన్ రెడ్డి వివరించారు. నిరుద్యోగ సమస్యలను యువకుల సమస్యలను బడుగు బలహీన వర్గాల సమస్యలను లేవనెత్తుతు ఒక వైపు పార్టీని కాపాడుకుంటూనే మరోవైపు ప్రభుత్వం మీద పోరాటం చేస్తూ కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలిచి తనదైన శైలిలో మునుగోడు నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తూ ప్రతి గ్రామంలో సాధక బాధకాలను తెలుసుకుంటూ వారిని ఆర్థికంగా ఆదుకున్నటువంటి నేత చలమల్ల కృష్ణారెడ్డి అని వివరించారు. అలాంటి యువ నేత చివరి వరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ టికెట్ ఆశించారు కానీ హై కమాండ్ నిర్ణయం వల్ల తనకు టికెట్ రాకపోవడంతో తన రాజకీ య భవిష్యత్తు బిజెపి ద్వారా ఆయన పరీక్షించుకోవాలని బిజెపి పార్టీలో చేరాలని ఆయన తెలిపారు. కానీ అన్యోన్యంగా ఓటమి చవిచూశారు. ఇప్పటికి కాంగ్రెస్ జెండా పట్టుకొని ప్రతి కార్యకర్తకు చేదోడు వాదోడుగా నిలుస్తూ ప్రజల సమస్యల లను ఏడుస్తున్న నేత చలమల కృష్ణారెడ్డి అని తెలిపారు. నియోజకవర్గంలోని ఎంతో మంది నాయకులను ప్రోత్సహించి బడుగు బలహీన వర్గాలకు బాసతగా నిలిచి మునుగోడు నియోజకవర్గంలో ఎంతో మంది నాయకులను తయారు చేశారన్నారాన్నారు. పార్టీ కార్యక్రమాల కోసం పార్టీ ఎదుగుదల కోసం తను ఆర్థికంగా ఎంత నష్టపోయిన కుటుంబంలో ఎన్ని సమస్యలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయమే శిరోధార్యంగా భావించి పనిచేసినటువంటి నేత చలమల కృష్ణారెడ్డి అని తెలిపారు. చివరి వరకు కాంగ్రెస్ పార్టీకి క్రమశిక్షణ కలిగిన సైనికుడిగా పని చేసినటువంటి చలమల కృష్ణారెడ్డిని తన సేవలను తన అనుభవాన్ని పార్టీకి చేసినటువంటి కృషిని గుర్తించి పార్టీ అగ్ర నాయకులు శ్రీ రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని పరిగణలకు తీసుకొని ఆలోచించి ఎంతోమంది కార్యకర్తలను కాపాడుకోవాల్సినటువంటి బాధ్యత తమ మీద ఉంది. కావున చలమల కృష్ణారెడ్డి అపారమైన అనుభవం ఉన్నటువంటి క్రమశిక్షణ కలిగిన నాయకుడు మునుగోడు నియోజకవర్గానికి అవసరం ఉందని దయచేసి పార్టీలో సముచిత స్థానం కల్పించగలరని ఈ సందర్భంగా మీకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మంత్రి, జెడ్పీ చైర్మన్ మధ్య మాటల యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)..



జరిగిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 50 రోజులు అయినప్పటికీ ఇంతవరకు ప్రజలకి ఇచ్చిన హామీలు నెరవేరలేదంటూ మాట్లాడుతూ అతని ప్రసంగాన్ని ముగించారు. ముఖ్య అత్యధిక పాల్గొన్న రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఒక్కసారిగా టిఆర్ఎస్ పార్టీపై విమర్శల వర్షం కురిపించారు, టిఆర్ఎస్ నాయకులు కేసీఆర్ కేటీఆర్ బిల్లా రంగాలుగా మారారని, అధికారం కోల్పోయిన అనంతరం అహంకారంతో మతిభ్రమించి కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని మంత్రి ఆరోపించారు. సుదీర్ఘ క్రియాశీల రాజకీయ చరిత్ర రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉన్నదని, అంచలంచలుగా ప్రజాప్రతినిధులుగా కొనసాగుతూ తెలంగాణ ప్రజాబలంతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగలిగినారని మంత్రి వివరించారు. తాము కూడా సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన వారమని ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా మంత్రి పదవులు చేసి మంత్రి కాగలిగామని అన్నారు. మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి కుమారుడి ఎలిమినేటి సందీప్ రెడ్డికి రాజకీయాలు తెలవని, ఈనాడు వార్డు మెంబర్ గాను గ్రామ సర్పంచ్ గాను గెలవకుండానే స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి, మాజీ మంత్రి ఉమాపతి ల తనయుడు కావడంతోనే యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ అయ్యాడని వ్యంగ్యంగా ఉద్దేశించి మాట్లాడడంతో, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ప్రభుత్వ కార్యక్రమంలో తమ ప్రభుత్వం చేసిన పథకాలను వివరించి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని చెప్పాను తప్ప వ్యక్తిగత విమర్శలకు దిగలేదని సందీప్ రెడ్డి కోమటిరెడ్డి తో మాటల యుద్ధానికి దిగాడు. అయితే కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోపంతో మాట్లాడుతూ సందీప్ రెడ్డి పలికి మాలిన వాడు సభ నుండి గెంటేయండని అనడంతో సభలో ఉన్న కాంగ్రెస్ క్యాడర్ వేదిక పైకి దూసుకొని వచ్చి సందీప్ రెడ్డి తో ముఖాముఖి వివాదం చోటుచేసుకుంది. సందీప్ రెడ్డి గో బ్యాక్ అంటూ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నినాదాలు చేశారు. సభ సజవుగా జరుగుతున్న సందర్భంగా ఒక్కసారి మంత్రి, జడ్పీ చైర్మన్ మధ్య చోటు చేసుకున్న ఆసందర్భ రాజకీయ తీవ్ర సాయికి చేరుకుంది. సభ నుండి చైర్మన్ ను గెంటేయండి అని హుఖం జారీ చేయడంతో వేదికపై ఉన్న రాచకొండ డిసిపి, ఏసిపి పోలీస్ అధికారులు చైర్మన్ సందీప్ రెడ్డి ని బలవంతంగా సభా వేదిక నుండి తోసుకుంటు తీసుకొని వెళ్ళిపోయారు. రోడ్డు అవతలవరకు తీసుకెళ్లిన పోలీసులు అతన్ని వాహనంలో ఎక్కించి పంపించి వేశారు. అనంతరం తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ నేను రాష్ట్ర మంత్రిగా ఆనాడు కొనసాగుతున్న రోజుల్లో కెసిఆర్ తనయుడు కేటీఆర్ అమెరికాలో ఇళ్లల్లో బాసన్లు తోమేవాడని నిశితంగా విమర్శించారు. కెసిఆర్ అవినీతిని వెలికి తీసి ప్రతి పైసా కక్కిస్తామని అన్నారు. మోసి నదిని శుద్ధిచేసి ఫ్లోరైడ్ రహిత నీటితో నల్గొండ ప్రజలకు కాపాడుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవి బాధ్యతలు తీసుకున్న రోజే తెలిపారని మంత్రి వివరించారు. పది సంవత్సరాల కాలంలో ప్రజల సంక్షేమం కోరుకొని టిఆర్ఎస్ పార్టీని మూసిలో ప్రజలు వేస్తారని అన్నారు. జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పది పార్లమెంట్ సీట్లను గెలుచుకోనున్నదని ఆశాభావం వ్యక్తపరిచారు. అనంతరం మండల లోని మహదేవ్పూర్ వేణుగోపాలస్వామి ఆలయాన్ని అభివృద్ధి పరిచి పునర్ వైభవం కల్పిస్తామని అన్నారు. దేవాలయం ముందున్న రోడ్డును శివరాత్రుల్లోగా పూర్తి చేసేందుకు ఆదేశాలు జారీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సమీకృత కార్యాలయానికి రావి నారాయణరెడ్డి పేరు పెట్టేందుకు చర్యలు చేపడతానని ఆయన హామీ ఇచ్చారు. మూసీ నదిని ప్రక్షాళన చేసి పర్యటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నారని అన్నారు. రుద్రవల్లి బ్రిడ్జి పనులను మరో 20 రోజుల్లో టెండర్లు పిలుస్తామని మంత్రి తెలిపారు. భువనగిరి ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి కోసం 120 కోట్ల రూపాయలను మంజూరు చేస్తామని ఎయిమ్స్ ఆసుపత్రిని దేశంలోనే ప్రముఖ ఆసుపత్రిగా తీర్చి తీర్చిదిద్దబోతున్నామని, భువనగిరిలో 10 ఎకరాల స్థలం మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ భవన నిర్మాణం జరుగుతుందని, 100 కోట్లతో భవనగిరి కోట రూపే కోసం డీపీఆర్ సిద్ధం చేశామని వివరించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066